కర్నూలు | నంద్యాల
వార్త
3 డిసెంబరు , 2023 ఆదివారం పేజీలు 4

# ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం గార్గేయపురం నగరవనం

**- జిల్లా కలెక్టర్ సృజన**

**కర్నూలు రూరల్, డిసెంబరు 2, ప్రభాతవార్త**

ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం గార్గేయపురం నగరవనం అని జిల్లా కలెక్టర్ డా.సృజన అన్నారు. శనివారం కర్నూలు నగర శివారులోని గార్గేయపురం నగరవనంలో పర్యాటక అటవీ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ డా.సృజనతో పాటు ఎస్పీ కృష్ణకాంత్,జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య,మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ,డిఐజి సెంథిల్‌కుమార్ వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ నగరవనం పచ్చదనం అహ్లాదకరమైన వాతావరణంలో అలలారుతుందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. నిత్యం పని ఒత్తిడితో గడిపే అధికారులకు మానసిక ప్రశాంతత కూడా అవసరమనన్నారు. అధికారులు ఒత్తిడిని అధిగమించి మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అవసరమని తెలిపారు. జిల్లా



అధికారులు కొంత సమయం ఒకచోట గడపడం ద్వారా వారి మద్యబంధాలు బలపడి ఒకరి మద్య ఒకరికి సత ఒబంధాలు కూడా అలవడుతాయని కలెక్టర్ అన్నారు. అందుకే నగరవనంలో కార్తీక వన మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పని ఒత్తిడి మరింత ఎక్కువగా ఉంటాయని ఈ ఒత్తిళ్లను అధిగమించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో సహాయ పడతాయని అన్నారు.

## వంట ఏజెన్సీ లేకపోవడంతో..

# విద్యార్థుల ఆకలికేకలు

- ప్రైవేట్ వ్యక్తులతో వంట చేయించిన ఉపాధ్యాయులు
- నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణ



**మాధవరం(మంత్రాలయం),డిసెంబర్ 2,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంటే అధికారులకు అలుసే.ఎప్పటికీ చిన్నచూపే.అదేవారి పిల్లలకైతే సమయానికి భోజనం వడ్డించి చక్కగా పెంచుతారు.వేలకు వేల రూపాయలు ప్రభుత్వ వేతనాలు అందుకుంటూ పాఠశాల విద్యార్థులకు సకాలంలోభోజనం వడ్డించడంలో మండల విద్యాధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఇటువంటి సంఘటనే శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోచోటు చేసుకుంది.తద్వారా పాఠశాల విద్యార్థులు ఆకలి కేకలతో అల్లాడారు.తీరా సుమారు రెండు గంటల సమయానికి ప్రైవేట్ వ్యక్తులతో వంట చేయించి మామా అనిపించి చేతులు దులిపేసుకున్నారు.వివరాల మేరకు మాధవరం గ్రామంలో రాజకీయం కారణంగా పాఠశాల వంట ఏజెనీ స్లు మార్చాలని అధికారులు నిర్ణయించారు.మాధవరం హైస్కూల్,ప్రాథమిక పాఠశాలల్లో గతకొన్ని సం.లుగా గుంటరంగస్వామి పొదుపు గ్రూపుకు చెందిన ఇద్దరు మహిళలువంట ఏజెనీ స్లుగా ఉంటూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారు.హైస్కూల్‌లో సుమారు 650 మంది విద్యార్థులు ఉండగా ప్రాథమిక పాఠశాలలో సుమారు 280 మంది విద్యార్థులు ఉన్నారు.అయితే రాజకీయం కారణంగా పాఠశాలల వంట ఏజెనీ స్లు మార్చాలని అధికారులు నిర్ణయించడంతో శనివారం వంట చేయడానికి రెంటు పాఠశాలల్లోని వంట ఏజెనీ స్లు రాలేదు.కొత్తవారు వంట చేస్తారని పాతవారు రాకపోయారు.అయితే కొత్తవారికిసైతం సమాచారం లేకపోవడంతో రెండు పాఠశాలల్లో వంట చేయలేదు.12:30 గం.లకు మధ్యాహ్న భోజనం వడ్డించాలి స ఉండగా వంట చేయడానికి ఎవరూ రాకపోవడంతో అధికారులు మేల్కొని త్వరితగతిన ప్రైవేట్ వంటచేసే వ్యక్తిని పిలిపి ంచి మెనూ ప్రకారం తీపి పొంగల్,అన్నం,పప్పు కాకుండా చిత్రన్నం వండి సుమారు రెండు గంటల సమయంలో విద్యార్థులకు వడ్డించారు.విద్యార్థులు చేసేదేమీ లేక అధికారులు వండించింది తిన్నారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థులకు సకాలంలో భోజనం వడ్డించలేదని నిర్లక్ష్యం వహించిన మండల విద్యాధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# మేమూ.. మనుషులమే..


2లో

**కోసిగి, డిసెంబరు 2, ప్రభాతవార్త :** "హెలెన్ కెల్లర్ అంధురాలైనా తన రచనల ద్వారా, హక్కుల పోరాటల ద్వారా ప్రపంచంలో ఎంత ప్రసిద్ధి చెందిందో అందరికి తెలుసు.. శారీరక వికలాంగత్వంతో అత్యంత దుర్భరమైన స్థితిలో ఉన్నప్పటికీ తన ఆవిష్కరణల ద్వారా నోబెల్ బహుమతి సాధించిన శాస్త్రవేత్త స్టీఫన్ హాకింగ్ ఎంతో మంది శాస్త్రవేత్తలకు ఆదర్శమయ్యాడు.. ఎవరికన్న తాము తక్కువ కాదని, విధి చిన్న చూపు చూడడంతో తమకు శారీరక, మానసిక వికలాంగత్వంతో బాధపడుతున్నామని, తమకు సహకారం అందిస్తే చరిత్ర సృష్టిస్తామని దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో చెబుతున్నారు.. మమ్మల్నీ మనుషులుగా గుర్తించండి, వివక్ష చూపవద్దంటూ వేడుకుంటున్నారు..శారీరక, మానసిక లోపాలతో వారు వైకల్యం పొందితే వారికి సహకారం అందించకపోవడమే అసలైన వైకల్యమని 'ఐరిస్' అనే మానసిక శాస్త్రవేత్త తెలుపుతున్నాడు"..

- వికలాంగులం కాము..విభిన్న ప్రతిభావంతులం..
- మమ్మల్నీ మనుషులుగా గుర్తించండి..
- శరీరక, మానసిక సమస్యలు వైకల్యానికి కారణం..
- వికలాంగులకు సహకారం అందించక పోవడమే అసలైన వైకల్యం..
- ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన దివ్యాంగులు..
- దివ్యాంగులకు రాజ్యాంగం ద్వారా ప్రత్యేక హక్కులు..
- వికలాంగుల రక్షణకు మరిన్ని చట్టాలు రూపు దిద్దుకోవాలి..
- నేడు ప్రపంచ వికలాంగుల(దివ్యాంగులు) దినోత్సవం..

సమాజంలో ఎవరు ఏ పనిచేసినా దాని వెనుక సమాజం పాత్ర ఎంతైనా ఉంటుంది.. సహకారం, ప్రోత్సాహంతో ఎవరైనా ఎంత ముందుకైనా వెళ్లగలరు.. లక్ష్యాన్ని సునాయాసనంగా సాధించగలరు అనే సత్యాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది.. నిజమైన సామర్థ్యం గురించి తెలుసుకున్నవారు ఎవరూ ఎవరినీ తక్కువగా చూడలేరు.. అలా అర్థం చేసుకోలేక గత కొన్ని తరాలుగా కొంత మందిని సామర్థ్యం పేరుతో సమర్థులను కూడా అసమర్థులుగా మార్చిన సమాజం నుంచి బయటకు వచ్చి అందరినీ అర్థం చేసుకునే సమాజం వైపు పయనించడానికి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమయింది.. ప్రపంచంలో పనికిరాని వారంటూ ఎవరు ఉండరు.. అలాగని అందరూ తెలివైన వాళ్లు ఉండరు.. మనం చేయగలిగినది ఎవరైనా చేయలేకపోతే మనం వాళ్లకన్నా గొప్పవాళ్ళం అనుకోవడం సర్వసాధారణ మయింది.. అయితే వికలాంగులను అర్థం చేసుకోవడానికి ఐరిస్ అనే మానసిక వైద్య నిపుణురాలు ఏమంటారంటే.. ఒక వ్యక్తి కూర్చున్న చోట నుంచి లేవలేక పోవడం, శారీరక సమస్యల అయితే ఆ వ్యక్తి నిలబడడానికి సరైన సహకారాన్ని అందించకపోవడమే అసలైన వైకల్యం అంటారు.. చిరిగిన లేక మాసిన బట్టలతో, పెరిగిన గడ్డం, చుట్టులు తిరిగిన జుట్టు, బందిఖానాలాగా ఉండే ఓ చిన్న గది, ఒంటరితనం, ఈ ప్రపంచంలో నా గురించి ఆలోచించేవారు, నన్నుగా గుర్తించే మనిషి ఒక్కరూ లేరా.. అనే ఆవేధనతో ఆకాశం ఊడిపడేలా అరుస్తున్న ఆ గొంతు, నలుదిక్కులుగా వెతుకుతున్న కళ్లు, మంచానికి గొలుసులతో కట్టేసిన కాళ్లు.. మానసిక వైకల్యం కారణంగా పిచ్చి వాళ్లు అనే ముద్ర వేయించుకుని, ప్రపంచంలో ఎవరికీ పట్టని వారుగా దీనంగా బతుకులను వెళ్లదీస్తున్న వాళ్లు మన చుట్టూ ఎంతో మంది ఉన్నారు.. అందరూ ఉన్నారు.. అన్నీ హక్కులు ఉన్నాయి.. ఎవరికీ ఏమి కాని వాళ్లలాగే .ఏవీ వినియోగించుకోలేక జీవితాలను వెళ్లదీస్తున్న వారు ఎందరో మరెందరో.. వాళ్లూ మనుషులే..

## శ్రీమఠం హుండీ ఆదాయం

# రూ.2.86 కోట్లు

**మంత్రాలయం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో నవంబర్‌నెలకు గాను రూ.2,86,43,454 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు.31 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.ఇందులో బంగారం 62 గ్రాములు,వెండి 1943 గ్రాములు భక్తులు కారుకల రూపంలో సమరి ్పంచినట్లువెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.



# దైవచింతన అలవర్చుకుంటే తప్పుడు కార్యక్రమాలకు దూరం

**-మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, డిసెంబరు 2, ప్రభాతవార్త:** కర్నూలు మండల పరిధిలోని గొందిపర్ల గ్రామంలో శ్రీకళ్యాణ సీతారామంజనేయస్వామి ఆలయంలో శిఖర ధ్వజస్తంభ నవగ్రహ నావిశిల నాగమయ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఆయనకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో జరిగిన శిఖర ధ్వజస్తంభ నవగ్రహ నాబిసిల నాగమయ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగాయ ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్ యులు టీజీ వెంకటేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రాజ్యసభ



మాజీ సభ్యులు టీజీ మాట్లాడుతూ గొందిపర్ల గ్రామంలో అధ్యాత్మిక వాతావరణం మొదటి నుంచి కనిపిస్ ్తందని చెప్పారు. ప్రతిఒక్కరు దైవభక్తిని పెంపొందిం చుకోవడం వల్ల తప్పులు చేయకుండా భగవంతునికి భయపడి సంతోషంగా జీవించాలని అభిప్రాయపడ్డా రు. తాను మంత్రిగా ఉన్న సమయంలో గొందిపర్ల దేవమడ తాండ్రపాడు, పంచాలింగాల గ్రామాలకు ఎత్తిపోతల పథకాలను మంజూరు చేసి రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. వరుసగా ఇన్ని గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా జరిగి ఉండదని తెలిపారు. కేవలం ఒకేపంట పండే భూముల్లో తాను ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాల ద్వారా రెండు, మూడు పంటలు పండించుకొని రైతులు అర్థికంగా స్థిరపడుతున్నారన్నారు. గొందిపర్ల గ్రామస్థులు మొదటి నుంచి తన పట్ల అభిమానం చూపిస్తున్నారని వారి అభిమానం ఉన్నంత వరకు తన సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని టీజీ వెల్లడించారు.

# జగనన్న సంక్షేమ పాలన అద్భుతం

**-అశేష జనాభా హార్షం -ఎమ్మెల్యే శిల్పా రవి**

**నంద్యాల క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగనన్న పాలన అద్భుతంగా ఉందని అశేషజనం హార్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శనివారం 22వ వార్డు క్రాంతినగర్ నుండి గడప గడపకు మన ప్రభుత్వం 185వ రోజుకు చేరుకుంది. చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ఆయనకు నాయకులు, మహిళలు హారతులతో స్వాగతం పలికారు. నాలుగు సంవత్సరాల ప్రభుత్వ పాలనలో లబ్దిపొందిన వారి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు.


2లో

# మరోసారి జగనన్నకు అవకాశం ఇచ్చి గెలిపించుకుందాం ; ఎమ్మెల్యే

**- మంచాలకట్టలో గడప గడపకు మన ప్రభుత్వం**

**గడివేముల, డిసెంబర్02, ప్రభాతవార్త;** మరోసారి జగనన్నకు అవకాశం ఇచ్చి గెలిపించుకుందామని, అభివృద్ధి అంటేనే జగనన్న అని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం అందించడమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం మండలంలోని చిందుకూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు తిరిగారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, నవరత్నాల పథకాల ద్వారా ఏయే కుటుంబానికి ఏ మేరకు లబ్ధి పొందారో వివరిస్తూ ముందుకు సాగారు. అవ్వ, తాత, అన్న అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. ప్రతి ఇంటా ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ ప్రజలు అభిమానంగా పలకరించారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల కష్టాలు, సాధక బాధకాలను వింటూ ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసానిచ్చారు. నవరత్నాల్లో ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందన్నారు.


2లో

# తెలుగుదేశం పార్టీతోనే మైనార్టీ మహిళల అభివృద్ధి - మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా

**ఆత్మకూరు డిసెంబర్2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీ మహిళల అభివృద్ధికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీఠ వేశారని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని 6వ వార్డు పరిధిలో బాబు ష్యూరిటి ప్రజల భవిష్యత్ గ్యారెంటి అనే కార్యక్రమంను ప్రారంభించారు. ముందుగా 6వ వార్డు తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకులు రేడియం నూర్ గజమాలతో పూలవర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వగృహంలో మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మైనార్టీ మహిళలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బాబు ష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటి అంటూ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో మైనార్టీల సంక్షేమం కోసం రూ.2.20కోట్ల నిధులతో షాధిఖాన, రూ.7కోట్లతో మైనార్టీ విద్యార్థినీలకు ఐటిఐ కళాశాల పర్యాటక రంగంను అభివృద్ధి చేసి ఉదో ్యగ, ఉపాధి అవకాశాలు కల్పించే విదంగా తెలుగుదేశం పార్టీ



ముందుకు వెళ్లిందని తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనార్టీ మహిళల అభివృద్ధి నీర్వర్యం చేసే విదంగా పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. రాబోయో ఎన్నికలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అదికారంలోకి వస్తే రా ష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి ప్రజలకు ముందస్తుగానే చేరవేస్తున్నారని తెలిపారు. ప్రతి మహిళకు మహాశక్తి పథకాలు ఇంట్లో ఎంత మంది పిల్లలు చదివిన ఒకొక్కరికి రూ.15వేలు ఆర్థిక సహాయం ప్రతి కుటుంబానికి 3 గ్యాసు సిలిండర్లు ఉచితం జిల్లా వ్యాప్తంగా బస్సు ప్రయాణం , 18ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు రూ.1500లు ఆర్థిక సహాయం చేపడుతామని వివరించారు. నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో సుమారు రూ.30కోట్లతో సిమెంట్ రోడ్లు వేయించిన ఘనత మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి దక్కిందని తెలిపారు. ఒక అవకాశం పేరుతో ప్రజలు మళ్లీ జగన్ నమ్మి మోసపోవద్దని తెలిపారు. అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీని గెలుపించుకుంటే రాబోయో బావితరాలలో మైనార్టీలకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు వేణు, మైనార్టీ జిల్లా నాయకులు కలిముల్లా, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి పస్పిల్ మున్నా, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్బులాపురం బాష, కోయ హోటల్ మునా ్న, కంచర్ల గోవిందరెడ్డి, రాంమూర్తి, రమేష్‌గౌడ్, వెంకటాపురం యువ నాయకులు రాజారెడ్డి, సాయిదత్తు, శ్రీకాంత్‌గౌడ్, వెంకటరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శివ సదన్‌కు భూమిపూజ

# మహోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్02,ప్రభాతవార్త**

శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో శ్రీశైవక్షేత్ర పీఠాదిపతులు,పరమపూజ్య శ్రీశ్రీశ్రీ శివస్వామివారి అశీస్సులతో శనివారంనాడు ఉదయం 10.24 నిమిషములకు పుష్యమి నక్షత్ర యుక్త మకర లగ్న పుష్కరాంశమునందు క్షేత్ర పరిదిలో గల రుద్రపార్కు సమీపంలో శివ సదన్ ఆశ్రమ భూమి పూజ మహోత్సవ నిర్మాణా కార్యక్రమాన్ని ధర్మకర్తలు కూర్నాల హరి వెంకట సతిష్,ధర్మపత్ని ఉమారాణీ దంపతులచే శివ సదన్ భూమి పూజ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది.అదే విదంగా హరివెంకట సతిష్,ఉమారాణి దంపతుల ఆధ్వర్యంలో గణపతి హోమం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లడుతూ శ్రీశైల మహక్షేత్రానికి వచ్చే సామాన్య భక్తులకు ధ్యాన యోగా మందిరాలతో పాటు మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనాలకు వచ్చే సామాన్య భక్తులకు ఆధ్యాత్మిక సేవలను అందించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గిరిధర్,శేఖర్,శ్రీను,నాగార్జునస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి - ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. శనివారం రుద్రవరం మండల పరిధిలోని నర్సాపురం, తిప్పారెడ్డి పల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు తిరిగి ప్రజాసంక్షేమ ఫలాలు, అభివృద్ధి గురించి వివరించారు. గ్రామాల్లో కొన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగ వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసు అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అండగా ఉండి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తు నా శాయశక్తుల అన్నివిధాల ప్రజా సంక్షేమం కోసం నా బాధ్యత నిర్వర్తించానని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని కోట్ల మేర అభివృద్ధి పనులతో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గంగుల గుర్తింపు పాలనను అందించానని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా అభివృద్ధికి ఎంతో కృషిచేశానన్నారు. ప్రతికార చర్యలు, విమర్శలు, అవినీతికి తావులేకుండా ప్రజాశ్రేయస్సు కోసం శ్రమించానన్నారు. 95 శాతం మంది ప్రజానీకానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతు న్నాయని అభివృద్ధి చేసేవారి పట్ల విమర్శలు తగవన్నారు. ప్రజల్లో సానుభూతి పొందాలనే తాపత్రయంతో ఎన్నికలకు 6 నెలల ముందు ప్రజల వద్దకు వచ్చిన ప్రతిపక్ష పార్టీ నాయకులను, వారి కుటుంబ సభ్యులను ప్రజలు గమనిసు ్తన్నారన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాభిమానం చురగొంటున్న సిఎంగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మేమూ.. మనుషులమే..

**(మొదటి పేజీ తరువాయి)** వారి పట్ల సమాజ దృక్పథం మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. వైకల్యం అనేది ఒక సంఘటన మాత్రమే కాని సమస్య కాదు.. అంటువ్యాధి అంతకన్న కాదు.. అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.. లక్ష్యాన్ని సాధించడంలో, ఉన్నత శిఖరాలను అధిరోహించడం, ప్రపంచ ఆధునిక ఆవిష్కరణలు ఆవిష్కరించడంలో వైకల్యం అడ్డురాదని నిరూపించిన వారు ప్రపంచంలో ఎంతో మంది ఉన్నారు..

**డిసెంబరు 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం :** జనరల్ అసెంబ్లీ 1992 డిసెంబరు 3న అంతర్జాతీయ వైకల్యత కలిగిన వ్యక్తుల దినోత్సవంగా ప్రకటించింది.. భారతదేశంలో 1992 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదిన ప్రపంచ వికలాంగుల(దివ్యాంగుల) దినోత్సవంను దివ్యాంగులు, మానసికంగా అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళ్లాలి అనే ఉద్దేశ్యంతో నిర్వహించుకోవడం జరుగుతుంది.. అలాగే ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పట్ల వివక్షను చూపరాదన్న సూత్రం, వారికి సహకారం అందించాలన్న బాధ్యతాయుతమైన భావం ఈ దినోత్సవం సందర్భంగా ఆచరణలోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేయాలని ఐక్యరాజ్య సమితి సూచన చేసింది..

**దివ్యాంగులకు సహకరించడం సామాజిక బాధ్యత :** వైకల్యంతో పుట్టిన శిశువుకు చేసే ప్రతి సేవను భగవంతునికి ప్రత్యక్షంగా చేసిన సేవగా సమాజం భావించాలి.. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు చదువుకోవడానికి అనువైన పరిసరాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కల్పించాలి.. పిల్లల్లో నెగెటివ్ ఆలోచనలను దరి చేరనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దివ్యాంగులలో స్వాతంత్రంగా జీవించడానికి కావాల్సిన అన్ని సహాయ సహకారాలను తల్లిదండ్రులు అందించేలా చూడాలి..అలా స్వతంత్రంగా జీవించగలిగితే వారికి వారిపై ఆత్మ విశ్వాసం పెంపొందించబడి జీవన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి.. ఎందరో దివ్యాంగులు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించారు.. వారి విజయ గాథలను చెప్పడం ద్వారా, వీడియో క్లిప్పింగులు చూపడం ద్వారా లక్ష్యాన్ని స్థిరీకరించుకోవడానికి దోహదపడుతుంది.. దివ్యాంగులలో తమ తప్పులను, అపజయాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సరైన ప్రోత్సాహాన్ని అందించాలి.. సైకాలజిస్ట్ ద్వారా లక్ష్య నిర్ధారణ ఆత్మవిశ్వాసం, మనోధైర్యం నింపే విధంగా అవగాహన కల్పించాలి.. ప్రభుత్వ పథకాల ద్వారా వివిధ రకాల సేవలు, పింఛన్, ఉపకారవేతనాలు, రవాణా సౌకర్యాలు, రిజర్వేషన్, విద్యావకాశాలు, ఉద్యోగ అవకాశాలు పట్ల చైతన్యం చేయాలి. కొత్తగా ఏర్పడిన జిల్లాలో ప్రత్యేక పాఠశాలలు అంటే అంధుల పాఠశాల, మూగ చెవిటి, మానసిక వికలాంగులకు సంబందించిన పాఠశాలలను గుర్తించి వాటిలో చేర్పించేలా కృషి చేయాలి..

**చేయూత నివ్వాలని కోరుతున్న దివ్యాంగులు :** 2011 లెక్కల ప్రకారం దేశంలో దివ్యాంగులు సుమారు 2,68,10,557 మంది ఉన్నట్లు తెలుస్తోంది.. వీరిలో పురుషులు 55.8 శాతం ఉంటే మహిళలు 44.2 శాతం మంది ఉన్నట్లు తెలుపుతున్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వికలాంగుల జనాభా 69.4 శాతంగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 30.6 శాతం ఉన్నట్లు సమాచారం..దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకుని వారికి రుణ, ఉపాధి కల్పించిన నాడే దివ్యాంగులు ఆత్మ గౌరవంతో తలెత్తుకుని నిలుచుంటారు.. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలతో పాటుగా మరిన్ని డిమాండ్స్ వారి నుండి వస్తున్నాయి.. వారికి రిజర్వేషన్ శాతం మరింత పెంచాలని, తమ కోసం ప్రత్యేక వాహనాఉ, ఉద్యోగాలు పొందడంలో 40 శాతంగా ఉన్న వికలాంగత్వ అర్హతను 30 శాతానికి కుదించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలని, ముఖ్యంగా వికలాంగుల క్సోం బలమైన చట్టాన్ని రూపొందిచాలని కోరుతున్నారు..విధి చిన్న చూపు చూడడంతో శారీరకంగా మానసికంగా వైకల్యం పొంది ఎన్నో ఇబ్బందులు సమాజంలో మనుషులుగా మనందరం బాధ్యత స్వీకరించి వారికి సహకరిద్దాం.. వారు ఎవరికంటే కూడా తక్కువ కారన్న ఆత్మవిశ్వాసం వారిలో నింపుదాం..

## జగనన్న సంక్షేమ పాలన అద్భుతం

**(మొదటి పేజీ తరువాయి)** అర్హతగల లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో నగదును జమచేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేలా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ప్రజలకు పాలనను చేరువచేశారన్నారు.గత ప్రభుత్వం జన్మభూమి కమిటీలతో పాటు దళారుల వ్యవస్థ సాగిందని అవినీతి అక్రమాలకు దిట్ట అని ఏద్దేవా చేశారు. జగనన్న ప్రభుత్వంలో నంద్యాల నియోజకవర్గంలో కనివీని ఎరగని అభివృద్ధి జరిగిందని కళ్లుండి చూడలేని నాయకులు వింత విమర్శలు చేస్తున్నారన్నారు. విద్య, వైద్యం సేద్యరంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళరెడ్డి, వైసీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, మణిమోహన్‌రెడ్డి, మల్లిఖార్జున, శ్రీనివాసులు, రాజశేఖర్‌రెడ్డి, నల్లగట్ల రామిరెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, సుబాన్, మున్నా, శేషిరెడ్డి, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుశేన్, రహంతుల్లా, అంజి, గన్నీ కరీమ్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి జగనన్నకు అవకాశం ఇచ్చి గెలిపించుకుందాం ; ఎమ్మెల్యే

**(మొదటి పేజీ తరువాయి)** అక్కా చెల్లెమ్మలకు ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, జగనన్న చేయూత, అమ్మ ఒడి, విద్యాదీవెన, ఆరోగ్యశ్రీ, ఫాస్టర్‌లకు, నాయిబ్రాహ్మణులకు, పూజారులకు అండగా నిలుస్తోందన్నారు. గత టీడీపీ హయాంలో ఒక్క సంక్షేమ పథకం కూడా అందిన పాపాన పోలేదన్నారు. ఆ పార్టీ కార్యకర్తలు, అనుచరులు జన్మభూమి కమిటీల సభ్యులే దోచుకొని దాచుకునేవారన్నారు. జగనన్న ప్రభుత్వంపై విమర్శలు చేయడమే టీడీపీ నాయకులు, కార్యకర్తలు పనిగా పెట్టుకున్నారని విమర్శలు చేశారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జగనన్నను గెలిపించుకుందాం, మరిన్ని సంక్షేమ పథకాలను పొందుదామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, మండల కన్వీనర్ శివరామిరెడ్డి, చిందుకూరు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, కొర్రపోలూరు సుబ్బారెడ్డి, మండల వైసీపీ నాయకులు, అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతం చేయండి

**:- ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్**

**ఆదోని రూరల్, డిసెంబరు 2, ప్రభాతవార్త :** స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం నందు సమావేశ భవనంలో బిఎల్ఓలు, సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవెల్‌లో ప్రతిఒక్క బిఎల్ఓ అధికారులు అందుబాటులో ఉండి 1-1-2024లోపు 18,19సంllలు కలిగిన ఓటరు నమోదు ప్రక్రియ మరియు ఫోటో సిమ్లారీ ఎంట్రీస్ మరియు డెమో గ్రాఫికల్లీ ఎంట్రీస్, ఎంట్రీ సంబంధించి ఒక ఓటరు రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే వారు నోటీస్ ద్వారా ఏ చిరునామా సంబంధించిన ఓటు హక్కును వినియోగించుకుంటారో వారి వివరాలు తీసుకుని ఎక్కడో ఒక దగ్గర మాత్రమే ఓటు వినియోగించుకునేటట్లుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏవైన తప్పులుంటే వాటిని సరి చేసుకోవడానికి సంబంధించిన ఫారాలతో దరఖాస్తు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్(ఎన్నికల) ఇజాజ్ అహ్మద్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామంలో నేషనల్ ఇం.మీ స్కూల్, మండల పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న క్యాంపెనింగ్‌ని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి నూతన ఓటరు నమోదు మరియు ఫోటో సిమ్లార్ ఎంట్రీస్ తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈయనవెంట డిఎల్‌పిఓ కార్యాలయపు పరిపాలనాధికారి వీరభద్రప్ప, సీనియర్ సహాయకులు కాసీం తదితరులున్నారు.

## భారత్ జోడోయాత్రతో దేశంలో కాంగ్రెస్ గాలి - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె.బాబురావు

**కర్నూలుకలెక్టరేట్, డిసెంబర్2, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ భారత్ జోడోపాదయాత్రతో దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె.బాబురావు విమర్శించారు.ఏపీసీసీ మరియు పీసీసీ అధ్యక్షులు డిగుడు రుద్రరాజు ఆదేశాల మేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లాస్థాయి,నియోజకవర్గాల కోఆర్డినేటర్లు మరియు అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు నిత్యవసర ధరలు,వంటగ్యాస్,పెట్రోల్ మరియు పన్నుల భారంతో ప్రజలను ఇబ్బందిపాలు చేస్తున్నారని వీరిని గద్దెదింపే రోజు అతిత్వరలోనే ఉందని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తున్నందున మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏ సమస్యనైనా ముందుండి ఎదుర్కొంటుందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు.పల్లెలు,పట్టణాలు,మున్సిపాలిటీల్లో ప్రజా సమస్యల పై కాంగ్రెస్ శ్రేణులు స్పందించాలని కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు అప్పులు రద్దుచేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు.అతి త్వరలోనే నియోజకవర్గ,మండల,నగర కమిటీలు మరియు పార్టీ అన్ని అనుబంధ సంస్థల కమిటీలను త్వరలో నియమించాలని కమిటీలు లేకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి శూన్యమని ప్రతిఒక్కరు పార్టీ కొరకు సహకరించాలని పార్టీ కార్యక్రమాలకు ఎవరు పిలిచినా రావడానికి సిద్దంగా ఉన్నామని డీసీసీ అధ్యక్షులు బాబురావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప,పీసీసీ అధికార ప్రతినిధి ఏ.కరుణాకర్‌బాబు,కాంగ్రెస్ అన్ని విభాగాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తేదేపాతోనే పేదలకు సంక్షేమం - బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్2, ప్రభాతవార్త:** తేదేపాతోనే రాష్ట్రంలోని పేదలకు సంక్షేమంతోపాటు పలు అభివృద్ధి జరుగుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని బీసీ కాలనీలో రెండవ రోజు బాబు షూ్యరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగానే ఆమె ఇంటింటికి తిరుగుతూ తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాలతో ఉన్న మినిమేనిఫెస్టోను ప్రజలకు అందజేసి వాటి ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ తేదేపా అధినేత చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు న్యాయం జరగాలని సూపర్‌సిక్స్ పథకాలతో కూడిన మినిమేనిఫెస్టోను ఇటీవలే ప్రకటించడం జరిగిందన్నారు.ఈ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ధి చేకూరనుందని తెలిపారు.సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా మహాశక్తి పథకం ద్వారా 18సంవత్సరాల నుండి 59సంవత్సరాలలోపు మహిళలకు నెలకు రూ.1500లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అలాగే మహిళలు ప్రయాణించేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.అదే విధంగా తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.అలాగే రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతన్నకు ఏటా రూ.20వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.అదే విధంగా రైతులకు అవసరమయ్యే ఎరువులు,విత్తనాలను సబ్సిడీ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా యువగళం నిధి ద్వారా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు ఇవ్వడం జరుగుతుందని అదే విధంగా టీడీపీ అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని అలాగే అనేక పరిశ్రమలను తీసుకుని వచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు.ఇటీవలే పెరిగిన వంటగ్యాస్ ధరలతో పేదలు కొనలేకపోతుండడంతో టీడీపీ అధికారం చేపట్టిన తరువాత ప్రతి కుటుంబానికి ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే గతంలో ఇచ్చే మాదిరిగానే సంక్రాంతి కానుక,రంజాన్‌తోఫా ఇవ్వడం జరుగుతుందన్నారు.టీడీపీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని అలాగే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని బీసీ ఇందిరారెడ్డి తెలిపారు.కావునా రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డిని,రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య,పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు,టిప్‌టాప్ కలాం,వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్,బొబ్బల రామమద్దిలేటిరెడ్డి,నుసి విష్ణువర్ధన్‌రెడ్డి,కొణిదేల పుల్లారెడ్డి,లాయర్ నాగేంద్రారెడ్డి తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కర్నూలు టూటౌన్ సీఐగా ఇంతియాజ్‌బాషా

**కౌతాళంరూరల్, డిసెంబర్02, ప్రభాతవార్త;** కర్నూలు జిల్లా టూటౌన్ సీఐగా పదోన్నతి పొందిన ఇంతియాజ్‌బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. బంటుకుంట సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కౌతాళం భీమా యూత్ సభ్యులు భీమేష్, వడ్డే రామన్న, శ్రీశైలం వీరేష్ తదితరులు కలిసి పూలమాలలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్‌బాషా కౌతాళం మండలంలో పనిచేసే సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించారన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించాడన్నారు. ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

## రసవత్తరంగా సాగిన శ్రీ కర్ణార్జునుల బయలు నాటకం

**హొళగుంద, డిసెంబరు 2, ప్రభాతవార్త :** గౌరీ పున్నమి సందర్భంగా గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన శ్రీ కర్ణార్జున కాళగ కన్నడ బయలు నాటకం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇందులో ముఖ్యంగా దుశ్శాసనుడి పాత్రలో ఆ పాత్రధారి సౌతే కాయ్ మల్లప్ప,మహిళా పాత్రదారులు చివరాఖరున గల శల్యరాజు పాత్ర దారి పంచాయతీ సెక్రటరీ రాజశేఏఖర్‌గౌడ్‌లు వేశారు. అలాగే మహిళా కళాకారులు సైతం నాటకానికి వన్నె తెచ్చే విధంగా ఆ పాత్రకు న్యాయం చేశారని నాటక ప్రియులు సంతోషాన్ని వ్యక్త పరిచారు. అలాగే చివరాఖరున లేటుగా వచ్చి లేటెస్ట్‌గా నటించిన శల్య మహారాజ వేషాధారిగా పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్‌గౌడ్ వేసిన బయలు నాటకానికి తమవంతుగా పాత్రను పోషించి పాత్రకు జీవం పోశారని నాటకంలో వివిధ పాత్రలను పోషించిన పాత్రదారులకు నాటక ప్రియులు సంతోషాన్ని వ్యక్త పరుస్తూ ఆయా పాత్రలు పోషించిన వారికి పూలమాలలు,శాలువాలు కప్పి ప్రశంసించడంతో పాటు వారికి నగదు బహుమానాన్ని సైతం అందచేసి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల తరువాత ఇలాంటి పౌరాణిక కన్నడ బయలు నాటకం ప్రదర్శించడం నాటక ప్రియులను అలరించే విధంగా నాటక ప్రదర్శన ఎంతో మన్ననలు పొందిందని గ్రామస్తులు,నాటక ప్రియులు నాటక బృందానికి మరియు మేనేజర్ వారికి అభినందనలు,కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి పౌరాణిక నాటకాలు ఆడటం సాహిత్య కళను అలాగే కన్నడ భాష పౌరాణిక నాటక ప్రియులను అలరించే ఆయుధాలుగా ఉంటాయని సాహిత్య కళను ప్రతి ఒక్కరు పెంచి పోషించాలని గ్రామస్తులు,నాటక ప్రియులు అన్నారు. అలాగే రాబోయే కాలంలో కూడా ప్రతిఒక్క పండుగకు ఇలాంటి నాటకాలు జరపటం గ్రామ వైభవాన్ని గ్రామ పేరును ప్రఖ్యాతి పొందటం కోసం ఇలాంటి నాటకాలు ఎల్లప్పుడు నిర్వహించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ నాటకాన్ని వీక్షించడం కోసం గ్రామంలోని ప్రజలే కాక,చుట్టుపక్కల గ్రామాల నుండి మరియు కర్ణాటక ప్రాంతం నుండి అశేషంగా నాటక ప్రియులు భారీ సంఖ్యలో రావడంతో గ్రామంలోని బస్టాండ్ ప్రాంతమంతా విశేష జనంతో కిక్కిరిసిపోయింది.

**బాణాసంచా పేల్చి రొట్టెలతో సందడి చేసిన ఆడపిల్లలు :** ఇంటి ఆడపిల్లలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన గౌరమ్మ పండుగను మహిళలు,ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకుని తమ భర్త ఇంటి నుంచి ఆడపిల్లలను పుట్టింటికి పిలిపించుకుని వారి చేత వ్రతాలు,పూజలు చేయించి తమ ఇంటి దీపాలైన ఆడపిల్లల భవిష్యత్తు బాగా వెలుగుగా ఉండాలని ఆశీర్వదించారు. రెండోరోజు కరిపండుగతో పాటు మిద్దెలపై కుటుంబ సమేతంగా చేరి పిల్లాపాపలతో బాణాసంచా కాలుస్తూ ఒకరితో ఒకరు సంతోషాన్ని పంచుకున్నారు. ప్రత్యేకంగా తయారు చేసుకున్న కొంతెము రొట్టెలతో కుటుంబ సభ్యులంతా ఒక్కటిగా ఒకచోట చేరి విందులు ఏర్పాటు చేసుకుని సంతోషించారు. ఆడపిల్లలు పుట్టింటికి తరలిరావడంతో ఆయా కుటుంబాలలో సందడి నెలకొంది. పండుగ సందర్భంగా పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

## 33కెవి విద్యుత్ లైన్ తొలగించాలని ఎమ్మెల్యే కాటసాని దృష్టికి తీసుకువచ్చిన కాలనీవాసులు

**బనగానపల్లె, డిసెంబర్2, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కరీంబాగ్ కాలనీలో నివాస గృహాల పై 33కెవి విద్యుత్ లైన్ పోవడంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని అంతేకాకుండా గతంలో కాలనీలో విద్యుత్ వైర్లు తగిలి సుమారు ఆరు మంది మృతి చెందడం జరిగిందని విద్యుత్ లైన్ నివాస గృహాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని కాలనీవాసులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే విద్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లడం జరిగింది.విద్యుత్ సీఎండీ దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందని త్వరితగతిన విద్యుత్ లైన్ మార్చి కాలనీవాసుల సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి

**-వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజ్**

**బనగానపల్లె, డిసెంబర్2, ప్రభాతవార్త:** సమాజంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అందనం దేవరాజ్ తెలిపారు.బనగానపల్లె పట్టణంలోని తహసీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డికి శనివారం వినతిపత్రం సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.తదనంతరం విలేకరులతో మాట్లాడుతూ వికలాంగుల సమస్యలు వికలాంగులకే తెలుసునని ఎన్నిసార్లు ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వికలాంగులకు గత ప్రభుత్వం రూ.3వేలు పెన్షన్ ఇస్తే అదే పింఛన్ వైసీపీ ప్రభుత్వం ఇస్తుందని ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఆయన తెలిపారు.అలాగే వికలాంగులకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని,రూ.5లక్షల వరకు రుణాలు,ఉచిత గ్యాస్,ఉచిత కరెంట్ ఇవ్వాలని అలాగే వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకుడు లింగమయ్య,ఓబులేసు,యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వ వైఖరిపై పోరు బాట



**కోడుమూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** గత నాలుగున్నర ఏళ్ల నుంచి వైకాపా ప్రభుత్వం వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిందని జిల్లా వికలాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా వికలాంగుల దినోత్సవం సందర్భంగా విజయవాడలో ఈ నెల 3వ తేదిన తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇందులో భాగమే కర్నూలు జిల్లా నుంచి వందలాది మందితో ఛలో విజయవాడ కార్యక్రమానికి తరలివెళ్తున్నామన్నారు. కోడుమూరు నియోజకవర్గం నుంచి 50 మంది దాకా కోడుమూరు పట్టణం నుంచి శనివారం రాత్రి బయల్దేరుతున్నామన్నారు. తాము ఇక్కడి నుంచి విజయవాడకు వెళ్లేందుకు టీడీపీ మహిళా నేత కిరణ్మయి ప్రోత్సాహం అందించడంతో ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగుల పోరాటానికి సంఘీబావం తెలిపిన టీడీపీ మహిళా నేత కిరణ్మయి ః వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు వికలాంగులు తలపెట్టిన ఈ పోరాటానికి జిల్లా ఎస్సీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్మయి సంఘీబావం తెలిపారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం వారి చేపట్టే ఏ కార్యక్రమానికైనా తమ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జయక్రిష్ణ,పూర్ణచంద్రరావు,మహిళా నాయకురాలు గౌరి,లేపాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎ ఒప్పంద ఉద్యోగులు సమ్మెబాట..

**కోసిగి, డిసెంబరు 2, ప్రభాతవార్త :** జిల్లా సమగ్ర శిక్షా అభియాన్(ఎస్ఎస్ఎ)లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగ్యులు సమ్మెబాట పట్టేందుకు సిద్దమయ్యారు.. జిల్లాలోని అన్ని మండలాలో వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, ఇతర పథకాలను వెంటనే అందించాలని కోరుతూ ఈ నెల 20వ తేది నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు ఒప్పంద ఉద్యోగులు తెలుపుతున్నారు.. ఇందులో భాగంగా శనివారం కోసిగిలోని జేఏసీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి నాగేశప్పకు ఎస్ఎస్ఎ ఒప్పంద ఉద్యోగులు సమ్మె నోటీసును అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ప్రాజెక్టులో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అందరికి మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు చేసి వేతనాలు పెంచాలన్నారు..ప్రస్తుతం ఉన్న పార్ట్‌టైం విధానాన్ని రద్దు చేసి ఫుల్ టైం కాంట్రాక్ట్ విధానాన్ని అమలు చేయాలన్నారు.. కస్తూరిబా గాంధీ పాఠశాలలో రోజువారి కూలీలుగా పనిచేస్తున్న ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలోకి తీసుకోవాలన్నారు..ముఖ్యంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు.. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈవో, నాడు-నేడు ఇంజనీరు రంగనాయకులుకు అందించారు.. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, సీఆర్ఎంటిలు ఉసేని, యోహాన్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు..

## అనాథ శవానికి అంత్యక్రియలు

**నందికొట్కూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** పట్టణంలోని బంగారు దుకాణాల ముందు గుర్తు తెలియని ఓ అనాథ శవం కనిపించింధి, ఎవరు రాకపోవడంతో ఈ విషయం తెలిసిన జవ్వాజి సుంకన్నగౌడ్ సేవాసమితి ఆధ్వర్యంలో అనాథ శవానికి సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, దేశెట్టి శ్రీనువాసులు, బజాజ్ రంగస్వామి, రమేష్, అరుణ్, నాగేం ద్ర, అబ్దుల్లా, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ తరహాలో గొర్రెల పెంపకందారులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి-సిపిఐ

**వెల్దుర్తి, డిసెంబర్2, ప్రభాతవార్త :** తెలంగాణ తరహాలో రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో గొర్రెల,మేకల పెంపకందారులకు రుణాలు మంజూరు చేయాలని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో శనివారం వెల్దుర్తి మండల సిపిఐ కార్యదర్శి టి.క్రిష్ణ అధ్యక్షతన అనుబంధ సంఘాల నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో కె.రామాంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల,మేకల పెంపకందారులు ఎదురుకొంటున్న సమస్యల పరిష్కారానికి ఈనెల 13న డోన్ పట్టణంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.ఈ సదస్సుకు ఎక్కువ సంఖ్యలో గొర్రెల,మేకల పెంపకందారులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సదస్సుకు సంబంధించి ఆయన స్థానిక నాయకులతో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి టి.క్రిష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు,పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు,నాయకులు ఎల్లప్ప,చిలిపి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అదనంగా కల్పించే 50 రోజుల ఉపాధి పనుల్లో ఆ వర్గాల కూలీలు ఎక్కువగా ఉపయోగించుకునేలా చూడండి

**బేతంచెర్ల, డిసెంబర్2, ప్రభాతవార్త:** కరువు మండలాలుగా ప్రకటించిన డోన్,బేతంచెర్ల మండలాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా అదనంగా కల్పించే 50 రోజుల ఉపాధి పనుల్లో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన కూలీలు ఎక్కువగా ఉపయోగించుకునేలా చూడాలని ఏపీడీ శ్రీవిద్య,మానిటరింగ్ అధికారి భాస్కర్ నాయుడు ఉపాధి సిబ్బందికి సూచించారు.శనివారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో డోన్,బేతంచెర్ల మండలాల ఉపాధి సిబ్బందితో వారు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధి సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది.ఇందులో భాగంగా కరువు మండలాలుగా ప్రకటించిన రెండు మండలాల్లో పనులను గుర్తించి కూలీలకు 50రోజులు అదనంగా పనులు కల్పించాలని సూచించారు.ఈ పనుల్లో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందినవారే అధికంగా ఉపయోగించుకునేలా చూడాలని అలాగే చనిపోయిన వారి జాబ్‌కార్డులను,పెళ్లి అయిపోయిన వారి జాబ్‌కార్డులను,పనులకు ఆసక్తి చూపనివారి జాబ్‌కార్డులను తొలగించాలని సూచించారు.ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరును రోజుకు రెండుసార్లు వేయాలని సూచించారు.పూర్తయిన పనులన్నింటిని క్లోజ్ చేయాలని సూచించారు.జీజీఏ రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అలాగే నీటి నిల్వ పనులను గుర్తించాలని సూచించారు.సీఆర్‌డీ ఆదేశాల మేరకు మండలానికి వెయ్యి ఫారంఫండ్స్,ఐదు అమృత్‌సరోవర్స్,వంద మిని సరోవర్స్,300 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం మొదలగు అంశాలను సమావేశంలో సమీక్షించడం జరిగింది.ఈ సమావేశంలో ఎంపిడివో వెంగన్న,డీఆర్‌పీలు వేణు,భాస్కర్‌రెడ్డి,పరమేష్,రెండు మండలాల ఉపాధి సిబ్బంది,ఏపీవోలు శేషన్న,షకూర్,సుబ్బనాయక్,కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్‌లో జోరుగా ఓటర్ జాబితా వెరిఫికేషన్

**బేతంచెర్ల, డిసెంబర్2, ప్రభాతవార్త:** ఓటర్ జాబితాలో సవరణల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాల నందు బీఎల్‌వోలు శనివారం ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని జోరుగా కొనసాగించారు.ఓటర్లు ఎప్పుడులేని విధంగా తమ పేరు ఓటర్ లిస్ట్‌లో ఉందోలేదోనన్న ఆందోళనతో ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి జాబితాల్లో పేర్లను పరిశీలించుకున్నారు.టీడీపీకి చెందిన పలువురు వారి వారి వార్డుల్లో ఓటర్‌లిస్ట్‌ను పరిశీలించడంతోపాటు గ్రామంలో లేనివారి,చనిపోయినవారి పేర్లను తొలగించాలని విన్నవించడం జరిగింది.తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహణపై అక్కడక్కడ తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగింది.ఆదివారం కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఓటర్లు వారి వారి పేర్లను జాబితాలో సరిచూసుకోవాలని అధికారులు కోరారు.

## యూనివర్శిటి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్దం కండి

**కర్నూలు విద్య, డిసెంబరు 2, ప్రభాతవార్తః** అఖిలభారత విద్యార్థి సమైక్య ఎఐఎస్ఎఫ్ యూనివర్శిటి సమితి ఆధ్వర్యంలో రాయలసీమ యూనివర్శిటిలో ఎఐఎస్ఎఫ్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి జి మునిస్వామి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమలో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇంతవరకు ఉన్న వీసి పాలనలో చాలమంది విద్యార్థులు డీబార్ కావడం జరిగిందన్నారు. రాయలసీమ యూనివర్శిటిలో విద్యార్థినీల కోసం హెల్త్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. తాగడానికి నీళ్లు కూడ లేనటువంటి పరిస్థితుల్లో విద్యార్థులు బ్రతుకుతున్నారని వారితో పాటు జీఓల మీద జీఓల పేరుతోటి యూనివర్శిటిలోని విద్యార్థులను భయాబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వారినేమైనా ప్రశ్నిస్తే మళ్లీ బయటకు పంపుతామని చెప్పటువంటి పద్దతుల్లో యూనివర్శిటి పాలన సాగుతుందన్నారు. రాయలసీమ యూనివర్శిటిలో ఇప్పటి వరకు కూడ కొన్ని కోర్సులు లేక పీజీ సెంటర్‌లాగే కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం కూడ విద్యార్థులకనుగుణంగా నిధులు కేటాయించాలని, యూనివర్శిటి అభివృద్ధి కోసం తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం రాయలసీమ యూనివర్శిటి ఎఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా రాజేష్, ఉపాధ్యక్షులుగా పవన్, మల్లిఖార్జున, అలీఅక్బర్, యూనివర్శిటి ప్రధాన కార్యదర్శిగా ధనలక్ష్మీ, సహాయ కార్యదర్శులుగా పి. భాస్కర్,వై మౌలాలి,జి వాణిలను ఎన్నుకున్నారు.

## ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారంటి

**ప్యాపిలి డిసెంబరు2(ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు గ్యారంటి అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డిలు అన్నారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో శనివారం బాబు ష్యూరిటి..భవిష్యత్తుకు గ్యారంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్రజాస్వామ్య విధానాలను అనుసరిస్తున్న జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపే సమయం అసన్నమైందని తెలిపారు. రానున్న ఎన్నికలలో టిడిపికి ఓటు వేసి గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణాన్ని, దీపం పథకం కింద నెలకు ఉచితంగా మూడు సిలెండర్లను అందిస్తామని ప్రకటించారు. అదే విధంగా యువతకు ఉద్యోగావకాశాలను కల్పిస్తామని, యువగళం నిధి కింద నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయలను ఇస్తామని ప్రకటించారు. రాజకీయ వైషమ్యాలను పక్కన పెట్టి టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. టిడిపి ప్రకటించిన ఆరు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నసుంకయ్య, అంకిరెడ్డి, ఎర్రగుంట్ల వెంకటేశ్వరరెడ్డి, బాల్‌రెడ్డి, చల్లా వీరా, గండికోట పెద్ద రామాంజనేయులు, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భావసార క్షత్రియల గౌరవం, కులవృద్ధి కొరకు పాటుపడాలి

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 4, ప్రభాతవార్తః** నగరంలో ప్రభుత్వం ఇచ్చిన టిడ్కో ఇళ్ల దగ్గర హింగులాజ్ మాత గుడి అవరణలో శ్రీ రుక్మిణి పాండురంగస్వామి ఆశీస్సులతో భావసార క్షత్రియల కుల వనభోజనం డిసెంబరు 3న నిర్వహించబడుతున్నది.ఈమేరకు భావసార క్షత్రియ కులానికి సంబంధించిన ప్రతి కుటుంబం విచ్చేసి హింగులాజ్ మాత, రుక్మిణి పాండురంగస్వామి అశీస్సులు స్వీకరించి కుల విందు భోజనాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. కులాల్లో ఐక్యమత్యం పెంచి భావసార క్షత్రియల గౌరవాన్ని మరియు భావసార క్షత్రియ కులవృద్ధి కొరకు తామెల్లరు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా జిల్లా అధ్యక్షులు నిమ్కర్ శివకుమార్, టౌన్ అధ్యక్షులు రవిశంకర్, టౌన్ మహిళా అధ్యక్షురాలు శకుంతల, జి అరుణ, బిసి డైరెక్టరు భవాని. జబడే చంద్రకళ బాయ్, కుల పెద్దలు పిలుపునిచ్చారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు బదినేహాల్ విద్యార్థినీలు ఎంపిక

**కౌతాళంరూరల్, డిసెంబర్02, ప్రభాతవార్త;** మండలంలోని బదినేహాల్ కన్నడ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న షబానాబేగం, ఏడో తరగతి చదువుతున్న వన్నూరుబి అనే విద్యార్థినీలు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం హరినాథ్ తెలిపారు. ఈ మేరకు విద్యార్థినీలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఇటీవల 26వ తేదీ నుంచి 28వ తేదీవరకు గుంటూరు జిల్లా నరసారావుపేటలో జరిగిన 33వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ ఖోఖో పోటీలకు కర్నూలు జిల్లా ఖోఖో జట్టు తరపున బదినేహాల్ పాఠశాల నుంచి ఎంపికై రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచారన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు గంగాధరయ్య, సిద్ధప్ప, శశిధర, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల తాళం పగలగొట్టి చోరికి పాల్పడిన దుండగులు

**హొళగుంద, డిసెంబరు 2, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని దుండగులు చోరికి పాల్పడినట్లు హెచ్ఎం నజీర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం అర్థరాత్రి గుర్తుతెలియని దుండగులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్రమంగా చొరబడి పాఠశాల తాళాలను పగలగొట్టి పాఠశాలలో ఉన్న ఎల్ఈడి టివిని ధ్వంసం చేసి గదిలో ఉన్న రెండు బీరువాల తాళాలు పగలగొట్టి వాటిలో ఉన్న రిజిస్టర్లు,పాఠశాలకు సంబంధించిన వివిధ వస్తువులను చెల్లాచెదరు చేశారని అందులోనూ ఏఏ వస్తువులు దొంగలించారో కూడా తెలియని పరిస్థితిలో వాటిని చెల్లాచెదరు చేసి ధ్వంసం చేశారన్నారు. ఈ విషయం స్థానిక ఎస్ఐ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాసులు,ఏఎస్ఐ మరియు సిబ్బందితో కలిసి చోరికి గురైన పాఠశాలను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

## కరువు మండలంగా ప్రకటించే వరకు ఉద్యమిస్తాం



**ప్యాపిలి డిసెంబరు2(ప్రభాతవార్త):** ప్యాపిలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే వరకు ఉద్యమిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. ప్యాపిలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ శనివారం పాతబస్టాండు వద్ద రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వేసి పంటలు వర్షాలు లేక రైతులు నష్టపోయారని, రాష్ట్రంలో 106 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని తెలిపారు. నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించకుండ బేతంచెర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడం ఆర్థికశాఖ మంత్రికి సిగ్గుచేటన్నారు. పంటలు రాక చేసిన అప్పులు తీరక రైతులు ఆవేధన చెందుతున్నారని వాపోయారు. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు తమ పిల్లలతో సహ వెళ్ళిపోతున్నారని ఆవేధన వ్యక్తంచేశారు. నామమాత్రం చెరువులకు ముఖ్యమంత్రి చేత నీటిని విడుదల చేయించి నియోజకవర్గాని ్ని సస్యశ్యామలం చేశామనే భ్రమలో రాజారెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. పంటలను నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేల రూపాయలను పరిహారంగా ఇవ్వాలని, వలసలను నివారించడానికి ఉపాధి హామీ పనులను కల్పించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో సమయంలో రీసర్వేకు వెళ్ళుతున్న తాహసిల్దా ్దర్ కారు అడ్డగించి రోడ్డుపై బైఠాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాక్రిష్ణ, సుంకయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్యప్రతాప్, మండల కార్యదర్శి వెంకటేష్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహయ కార్యదర్శి శివకేశవులు, రైతు సంఘం నాయకులు కలుచట్ల రామచంద్రుడు, సిపిఐ నాయకులు ఎర్రితాత, ఆంజనేయులు, గోవిందు, రాము తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల కోసం దరఖాస్తు చేసుకోండి

**దేవనకొండ,డిసెంబరు 2,ప్రభాతవార్త :** మండలంలో ఎవరైనా మరుగుదొడ్లు నిర్మించుకునే వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ గౌరీదేవి,ఈఓఆర్డి సూర్యనారాయణలు శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగుదొడ్ల కోసం దరఖాస్తు చేసుకునే వారు ఆధార్,రేషన్ కార్డులు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లు సంబంధిత పంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలన్నారు. మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం నుండి రూ.15వేలు వస్తుందని తెలియజేశారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



**ఆళ్లగడ్డ, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రక్తదానం ప్రాణదానంతో సమానమని యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని హెచ్‌డిఎఫ్‌సి బ్రాంచి అపరేషన్ మేనేజర్ పి హరిబాబు ఆళ్లగడ్డ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజరు పి ఖలీల్ ఖాన్‌లు అన్నారు. శనివారం స్థానిక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపై డిసెంబరు 8న బ్యాంకు వారోత ్సవాన్ని పురస్కరించుకొని విజయ బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో బ్యాంకు సిబ్బంది ప్రజ్ఞ కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబరు 8న బ్యాంకు అవిర్భావదినోత ్సవం రాష్ట్రవ్యాప్తంగా అన్ని బ్రాంచిల్లో నిర్వహిస్తున్నామన్నారు. 2007వ సంవత్సరం నుండి ప్రతి ఏడాది వార్షికోత ్సవ సందర్భంగా నవంబరు నుండి డిసెంబరు 8వ తేది వరకు విడతల వారిగా అన్ని బ్యాంకుల్లో మొక్కలు నాటడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఆళ్లగడ్డలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది 5 లక్షలకు పైగా ప్యాకెట్లు సేకరించాలని లక్ష్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ డిప్యూటి మేనేజరు ఉషా జో ్యతి, ఫీల్డ్ అఫీసర్ శరత్‌కుమార్‌రెడ్డి, రిలేషన్‌షిప్ మేనేజరు మధు, సిబ్బంది, విజయా బ్లడ్‌బ్యాంకు కో-ఆర్డినేటర్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీ



**కొత్తపల్లి,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** మండల కేంద్రం లోని వైకెపి కార్యాలయం నుండి బస్టాండు వరకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీ చేసి బస్టాండులో మానవహారం చేశారు. శనివారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపి సెర్ప్ నుండి గ్రామ జల సంఘము కమిటీల ఏర్పాటు గురించి ప్రత్యే సిఎస్ మరియు సిఇఓ సెర్ప్ వారితో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వ హించారు. అనంతరం జెండర్ అధారిత హింసకు వ్యతిరేకంగా జెండర్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపియం పుల్ల య్య, మండల సమాఖ్య ఓబిలు చెన్నమ్మ, జ్ఞానమ్మ, సావిత్రి, హెచ్‌డి సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## యూరాలజి హెచ్‌ఓడి డా.సీతారామయ్యకు అభినందనల వెల్లువ



**కర్నూలు అర్బన్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల యూరా లజీ సెమినార్ హాల్‌లో యూరాలజికల్ అసోసి యేషన్ 2023-24 ఎపి అండ్ టిఎస్ ప్రసిడెం ట్‌గా డా.సీతారామయ్య ఎన్నికైనట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వి.వెంకట రంగారెడ్డి తెలిపారు. యూరాలజికల్ సొసైటిలో అత్యున్నత స్థానానికి సోగస్ 2023-24 ఏపీ అండ్ టిఎస్ ప్రసిడెంట్‌గా ఎన్నికైన ప్రొఫెసర్ హెచ్‌ఓడి, యూరాలజి డా.సీతారామయ్యను శనివారం కెఎంసి ప్రిన్సిపాల్ డా.సుధాకర్, రిటైర్డు యూరాలజిస్టు ఎవిఎస్ రెడ్డిలు కలిసి వారికి శాలువ, పూలమాలలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, యూరాలజి విభాగపు వైదు ్యలు, డా.ముత్యశ్రీ డా.రవితేజ, డా.రాజారెడ్డి, డా.రాజశేఖర్,డా.మహేష్ తదితర వైద్యులు పాల్గొన్నారు.

## రూ.3.54కోట్లతో బిజినవేముల గ్రామాభివృద్ధి



**నందికొట్కూరు,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ఎక్కడ లేనంతగా బిజినవేముల గ్రామంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సహకారంతో రూ.3.54 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వైసిపి మండల అధ్యక్షులు, సర్పంచ్ జి.రవియాదవ్ తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా పల్లెకు పోదాం మండలంలోని బిజినవేముల గ్రామంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి వైకాపా మండల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్‌గా పోటీ చేశానని ప్రజలు నేను అభివృద్ధి చేస్తాననే నమ్మకంతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కోట్లాది రూపాయల నిధులతో గ్రామంలో సి.సి రోడ్లు, డ్రైనేజీలు, ఎంతో కాలంగా పరిష్కారం కానీ అభివృద్ధి పనులు చేశానని, అంతే కాక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అర్హతే ప్రామాణికంగా పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందేలా చేశామన్నారు. ప్రత్యక్షంగా రూ.3.54 కోట్లతో పనులు చేశామని, పరోక్షంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పథకాల పేరుతో నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాలలో వేసిన నగదు కోట్ల రూపాయలు ఉంటాయని, నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటు పడుతున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికి శాప్ చైర్మన్ మరియు యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి నాయకత్వంలో అండగా ఉండి 2024 సార్వత్రిక ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా కృషి చేసి జగనన్నను సి.యం.ను చేసుకుందామని ఆయన పిలుపు నిచ్చారు. మండలంలో నాయకులు, ప్రజలు పల్లెకు పోదాం కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేశారని హార్షం వ్యక్తం చేస్తు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బసాపురం ట్యాంకును పరిశీలించి ఆదోని జిల్లా సమితి అధ్యక్షులు

**ఆదోని రూరల్,డిసెంబరు 2,ప్రభాతవార్త :** కుంగిపోతున్న బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005లో నిర్మించిన బసాపురం ఎస్ఎస్ ట్యాంకు నాసిరకం నిర్మాణం వల్ల కుంగిపోతుందన్నారు. సిమెంటు స్లాబ్ గతంలో కుంగుబాటుకు గురికావడమే కాకుండ ఇంకా చాలా భాగం ప్రమాదకరంగా మారుతుందన్నారు. చెరువు ఎలా పాడైపోతే మనకేంటి మనకు కమీషన్లు ముట్టాయా లేదా అనేది ముఖ్యం అన్నచందంగా వ్యవహారం జరిగినట్లు తెలుస్తుందన్నారు. భవిష్యత్తును ప్రమాదం లోకి నెట్టిన వారు,కుంభకోణ సూత్రదారులైన అప్పటి నాయకులు,ఇంజనీర్లు,కాంట్రాక్టర్లు పాత్రపై సిబిఐ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి వారి అవినీతి డబ్బుతోనే కొత్త సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామలింగ,వసీం సాహెబ్,అస్లాం పాల్గొన్నారు.

2కెఎన్ఎల్ : పిడికి వినతిపత్రం అందచేస్తున్న నాయకులు,పెద్దలు

## పొలాలకి వెళ్లే దారికి అండర్ కం బ్రిడ్జిని నిర్మించండి - గార్గేయపురం గ్రామ పెద్దలు

**కర్నూలు రూరల్,డిసెంబరు 2,ప్రభాతవార్త :** మండలంలోని గార్గేయపురం గ్రామంలో నేషనల్ హైవే 340సి హైవేరోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ హైవే రోడ్డు పనుల వలన పొలాలకు వెళ్లే దారి,ప్రధాన దారి రోడ్డు నిర్మాణంలో తన ఉనికిని కోల్పోతుందని గార్గేయపురం వైసిపి సీనియర్ నాయకులు ఆర్ ఏసేపు,డాక్టర్ రెడ్డిపోగు జయరాజ్ కొద్దిమంది రైతులు హైవే పనులు జరుగుతున్న దగ్గరికి చేరుకుని పూర్వం నుండి మా గ్రామం,మరొక గ్రామం పూడూరుకు వెళ్లే ప్రధాన దారి లేకుండాపోతుందని వారు నేషనల్ హైవే సిబ్బందితో మాట్లాడారు. అయితే వారు ఈ విషయం మా పరిధిలో లేదు ప్రాజెక్టు పిడిని కలిసి విషయం తెలియజేయమని చెప్పడంతో అక్కడి నుండి కర్నూలు నగరంలోని బళ్లారి చౌరస్తా కోడు మూరు రోడ్డు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సమీపంలో ఉన్న నేషనల్ హైవే అథారిటీ కార్యాలయం నందు పిడి గోవర్థన్ రెడ్డిని ఆర్ ఏసేపు,రెడ్డిపోగు జయరాజు,డానియల్,రెడ్డిపోగు నవీన్‌లు కలిసి సమస్యను విన్న వించారు. పొలాలు అధిక శాతం అటువైపున ఉన్నందున ఇక్కడ రోడ్డు అండర్ కం బ్రిడ్జిని ఏర్పాటు చేయ కపోతే రైతులు,గొర్రెలు,బర్రెలు,ఆవులు, వ్యవసాయ అవసరాల కోసం వెళ్లే రైతులు ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు. కావున నేషనల్ హైవే అథారిటీ అధికారులు రైతుల ఇబ్బందులకు గురికాకుండ అక్కడ అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి మాకు న్యాయం చేయాలని అడిగారు.

## యల్.నగరంలో మా నమ్మకం నువ్వే జగనన్న



**వెల్దుర్తి,డిసెంబర్2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని యల్.నగరం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని సచివాలయం,గృహసారథుల మండల కన్వీనర్ దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.సచివాలయం కార్యాలయం ఎదుట వైఎస్సార్ పార్టీ జెండాను సమీర్‌రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం సచివాలయంలో ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా సమీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికి మేలు చేసేలా సంక్షేమపథకాలను అమలు చేస్తూ సచివాలయం,వాలంటరీ వ్యవస్థ ద్వార వారి ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.అడగకుండానే అన్ని ఇస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,పత్తికొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధికి పాటుపడుతున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవిని గెలిపించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు,పిఎస్ దేవమ్మ,నాయకులు, సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో దుస్తుల పంపిణి



**కొత్తపల్లి,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జానాలగూడెం, బలపాలతిప్ప, పాత మాడుగుల, ఎర్రమఠం వివిధ చెంచు గూడాలలో సంఘమిత్ర ఆధ్వర్యంలో దుస్తుల పంపిణి చేశారు. చలి కాలంలో వారు ఇబ్బందులు పడ కుండా దుప్పట్లు, చీరలు, దుస్తులు అందజేసినట్లుగా సంఘ మిత్ర అధ్యక్షులు కె,నాగసుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్,కమిటీ సభ్యులు వి.రమణయ్యగౌడ్, గోకవరం అవాస ప్రముఖ రామక్రిష్ణ, జానాల బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మికుల కోసం దుకాణాలను తనిఖీ చేసిన గేర్ బృందం



**బేతంచెర్ల,డిసెంబర్2,ప్రభాతవార్త:** బడిఈడు పిల్లలను బడిలో ఉంచాలని గేర్ సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో శనివారం పట్టణంలోని వివిధ దుకాణాలు,మెకానిక్ షాపుల్లో బాలకార్మికులను గుర్తించేందుకు గేర్ బృందం తనిఖీలు నిర్వహించింది.ఇందులో భాగంగా డోన్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సంధా ్య,పోలీస్‌శాఖ అధికారులు షేక్షావలి,విద్యశాఖ సిబ్బంది నాగేశేషు,వివిధ హోటళ్లను,మెకానిక్ షాప్‌లను,కిరాణం దుకాణాలను,బట్టల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది.బాలకార్మికులను పనిలో ఉంచుకుంటే చట్టరీత్యా తీసుకునే చర్యల గురించి ఆ దుకాణాల నిర్వాహకులకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సంధ్యా వివరించారు.

## సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

:- రాష్ట్ర జడ్‌పిటిసిల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఏరూరు మీనాక్షినాయుడు



**ఆలూరు,డిసెంబరు 2,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల హక్కులు,విధులను కాలరాస్తుందని రాష్ట్ర జడ్‌పిటిసిల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఏరూరు మీనాక్షినాయుడు అన్నారు. శనివారం టిడిపి ఆలూరు తాలుక అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆలూరు నియోజకవర్గ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్‌లు,ఎంపిటిసిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జడ్‌పిటిసిల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఏరూరు మీనాక్షి నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో స్థానిక సంస్థల హక్కులను,విధులను ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. సర్పంచ్‌ల హక్కుల సాధనకై ఈ నెల 15న కడపలో రాయలసీమ స్థాయి ఉద్యమం రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మాజీ ఎంపిపి కృష్ణయాదవ్,దేవనకొండ మాజీ జడ్‌పిటిసి ఉచ్చీరప్ప,టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్,సీనియర్ నాయకులు రామారావు,మాజీ ఎంపిటిసి మద్దిలేటి,దేవేంద్ర,నరసప్ప,టిడిపి నాయకులు మహేష్,చిప్పగిరి మాజీ వైస్ ఎంపిపి వెంకటేష్,బాపురం నాయకులు ప్రహ్లాద్‌రెడ్డి,మొలగవల్లి కొట్టాల సర్పంచ్ డా.రాజశేఖర్,పెద్దహోతూరు ఎంపిటిసి,చిన్న యాదవ్,కుందనగుర్తి సర్పంచ్ పురుషోత్తం,బంటనహాల్ సర్పంచ్ సురేష్,తంగరడోన ఎంపిటిసి నరసన్న,మాజీ సర్పంచ్ వెంకటేష్,మల్లికార్జున,లక్ష్మన్న,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,మాజీ ఎంపిపి,జడ్‌పిటిసిలు పాల్గొన్నారు.

## రికార్డు సరిగ్గాచేయలేదనీ సూఫర్‌వేజర్‌పై అసహనంవ్యక్తం చేసిన ఆత్మకూరు డిఆర్‌ఓ దాసు



**పగిడ్యాల, డిశంబరు 2,ప్రభాతవార్త :** 18సంత్సరాల నుండి 19యేళ్ల ఓటర్లనమోదు తక్కువ గావుందనీ, 5శాతం అధనంగా ఓటర్లను తొల గించినందుకు కారణాలు రికార్డులో సరిగ్గారాయ లేదనీసూఫర్‌వైజర్ రాధికపై ఆత్మకూరు ఆర్‌డిఓ ఎం.దాసు అసహనం వక్తం చేశారు. శనివారం మండలంలోని నెహ్రూనగర్ 3,4,5,6, లక్ష్మాపురం 103,104పోలింగ్‌స్టేషన్లను ఆర్‌డిఓ దాసు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ 18నుండి 19 యేళ్లనిండి ఓటర్లను ఇంటింటికి వెళ్లి నమోదు చేయాలని మిస్‌చేయరాదన్నారు. 2శాతం కన్నా ఎక్కువ ఓటర్లను డిలిట్‌చేయరాదనీ, ప్రతిబిఎల్‌ఓలు స్టేషన్‌లో 4శాతం బిఎల్‌ఓలు అధనంగా ఓటర్లను నమోదు చేయాలనీ ఓటర్లనమోదు కార్యక్రమంలో పకడ్బందీకా చేయాలనీ ఆత్మకూరు డిఆర్‌ఓ ఎం.దాసు సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భారతి, డివైఎస్‌ఓ నాగరాజు, ఆర్‌డి ఓ సిసి జగదీష్‌కుమార్ విఆర్‌ఓ భగవాన్‌దాసు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది..!

:- తహశీల్దార్ హుసేన్‌సాబ్



**హొళగుంద,డిసెంబరు 2,ప్రభాతవార్త :** ఓటు వజ్రాయుధం లాంటిదని కావున ప్రతిఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహశీల్దార్ హుసేన్‌సాబ్,ఆర్ఐ దినోద్ రాజశేఖరన్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కన్నడ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాల కేంద్రాలను సందర్శించారు. బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఈ ఆదేశాలను జారీ చేస్తూ ఓటరు జాబితాలను పరిశీలించి బూత్ లెవెల్ అధికారుల వద్ద రిజిస్టర్లను తనిఖీ చేసి నూతన ఓటర్ల నమోదు మార్పులు,చేర్పులు తొలగించడం,వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు కావాలని,ప్రజాస్వామ్యంలో మనకు ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రత్యేక శిబిరాల వద్ద బూత్‌లెవల్ అధికారులు ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండి దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలని సూచించారు. అలాగే మార్లమడికి,నాగరకన్వి,వన్నూరు గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను తహశీల్దార్ పరిశీలించారు. పోలింగ్ బూత్‌లలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు తదితరులున్నారు.

## నిర్మాణం ఆలస్యమయ్యింది మన్నించండి....



**ఆదోనిటౌన్, డిసెంబర్02, ప్రభాతవార్త;** మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల సందర్భంగా 35వ వార్డు పంజరాపోల్ కాలనీలో మహిళలు అడిగిన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసి వైసీపీ జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ కాలనీలోని మహిళలకు తాళాలు శనివారం అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్ ఎన్నికల సందర్భంగా ప్రచారానికి వచ్చినప్పుడు ఈ కాలనీ మహిళలందరూ ముఖ్యంగా మాకు వ్యక్తిగత మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, మీకు మేము అండగా ఉంటాము, మీరు ఎన్నికల్లో గెలిచిన వెంటనే సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం మా ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి సహాయ సహకారాలతో మరుగుదొడ్లు కట్టడానికి కౌన్సిల్ అనుమతి తీసుకుని రూ.7.80 లక్షలు నిర్మాణం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే పనులు ప్రారంభించి చాలా రోజులైనా నిర్మాణం చేయడంలో కొంచెం ఆలస్యమయ్యిందని, మా కాలనీ మహిళలందరూ మన్నించి రాబోయే 2024 ఎన్నికల్లో కూడా ఆదోనిలో సాయిప్రసాద్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటేనే రాష్ట్రంతో పాటు ఆదోని ప్రాంతం, నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రవికుమార్, అబ్రహం, అగ్గి రాముదు, తిక్కన్న, దీపమ్మ, సులోచనమ్మ, కాలనీ యువకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తా

-రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ ఓర్సు రామసుబ్బయ్య

**పాములపాడు, డిసెంబరు 2,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అంగన్‌వాడీ హెల్పర్లు,వర్కర్లు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తానని రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ ఓర్సు రామసుబ్బయ్య తెలిపారు.శనివారం మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో అంగన్‌వాడీ హెల్పర్స్,వర్కర్ల సంక్షేమ సంఘం నాయకులు రమణమ్మబాయి,పద్మావతమ్మ,రోజాబిలు అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్‌కు వినతిపత్రం అందచేశారు.వారు మాట్లాడుతూ మిని అంగన్‌వాడి కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలన్నారు.వైయస్ఆర్ సంపూర్ణ మెనూ చార్జీలను పెంచి,అంగన్‌వాడీ కేంద్రాలకు గ్యాస్ సరఫరాలను ప్రభుత్వమే అందచేయాలన్నారు.

## జర్నలిస్టులకు రైల్వేరాయితీ పాసులను పునరుద్దరించాలి

-ఏపీయూడబ్ల్యుజే అధ్వర్యంలో రైల్వే మేనేజరుకు వినతిపత్రం అందజేత

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 2, ప్రభాతవార్త:** అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వేరాయితీ పునరుద్దరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపీయూడబ్ల్యుజే) అధ్వర్యంలో శనివారం రైల్వే డిప్యూటి మేనేజరు శేషఫణిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కె నాగరాజు, ఏపీయూడబ్ల్యుజే జిల్లా గౌరవ సలహాదారులు వైవి కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈఎన్ రాజు, కే శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి అంజి, ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శి అవినాష్‌లు మాట్లాడుతూ వార్తల సేకరణ కోసం జర్నలిస్టులు ఒకచోట నుంచి మరో చోటకు వెళ్లె అవకాశం ఉందని ఈతరుణంలో రైల్వేచార్జీలు చెల్లించి వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. అసలే చాలి చాలనీ వేతనాలతో వృత్తిపై మమకారం, సమాజం పట్ల బాధ్యతతో ముందుకు వెళ్తున్నారన్నారు. జర్నలిస్టుల ఇబ ్బందులను దృష్టిలో వుంచుకొని గతంలో ఉన్న ప్రభుత్వాలు జర్నలిస్టులకు రైల్వేచార్జీలో 50 శాతం రాయితీ కల్పిస్తు కేంద్రం అదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కరోనాలో కేంద్రం అన్ని రాయితీలతో పాటు జర్నలిస్టుల రాయితీ పాసులు కూడ రద్దుచేసిందన్నారు. రాయితీ పాసులను పునరుద్దరించాలని విన్నవించినా ఫలితం లేదన్నారు. దీంతో జర్నలిస్టుల ఇబ్బందులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టుల రాయితీ పాసులను వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్టేషన్ మేనేజర్ మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్‌ను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి



**గోనెగండ్ల డిశంబరు 2 ప్రభాతవార్త :** 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు కలిగి ఉండాలని జెడ్పీ సీఈవో నాసరరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం శనివారం,ఆదివారం వారాలలో స్పెషల్ క్యాం పెయిన్ ప్రోగ్రాం నిర్వహిస్తుంది. కావున ఓటు హక్కులేని వారు తమ ఓటు హక్కుకోసం ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే మృతి చెందిన వారి ఓట్లును తొలిగించే ప్రయత్నం చేస్తున్నామని డబల్ ఎ ంట్రీలు ఉన్న కూడా తొలిగిస్తామన్నారు.పలు రాజకీయ పార్టీల నాయకులు ఓరల్‌గా పిర్యాదు చేస్తున్నారు.అలాకాకుండా లిఖిత పూర్వకంగా ఫామ్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.తప్పులు లేని ఓటరు లిస్టును తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్,ఎలక్షన్ డీటీ గురురాజారావు సిబ్బంది పాల్గొన్నారు.

జ

## నేషనల్ హైవే రహదారి స్థల పరిశీలన



**చాగలమర్రి,డిసెంబర్2,ప్రభాతవార్త:** కడప జిల్లా ప్రొద్దుటూరు నుంచి చాగలమర్రి హైవేకు అనుసంధానం చేసే నేషనల్ హైవే 440 రహదారిలో భూములు కోల్పోతున్న రైతుల పొలాలను నంద్యాల జిల్లా ఆర్డీవో శ్రీనివాస్,నేషనల్ హైవే ఈఈ భాస్కర్‌రెడ్డిలు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్ 440 రహదారి నిర్మాణంలో భాగంగా 252/3 సర్వేనంబర్‌లో నలుగురు రైతులకు సంబంధించిన 59సెంట్ల భూమిని కోల్పోతున్నారన్నారు.ఈ రహదారి నిర్మాణంలో తమ విలువైన భూములు కోల్పోతున్నామంటు రైతులు అభ్యంతరం తెలియజేయడంతో పరిశీలించడం జరిగిందన్నారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు.అనంతరం చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటర్ల క్యాంప్‌ను పరిశీలించి బీఎల్‌వోలకు తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.వారి వెంట తహసీల్దార్ సుభద్రమ్మ,ఎన్‌హెచ్ ఏఈ సురేంద్రారెడ్డి,డీటీ శ్రీనివాసులరెడ్డి,మండల సర్వేయర్ మద్దిలేటి,వీఆర్వోలు శ్రీనివాసులు,వెంకటరామిరెడ్డి,రైతులు ఉన్నారు.

## జగనన్న చేసిన మేలు ప్రజలందరికి చాటిచెప్పండి

:- వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి



**తుగ్గలి,డిసెంబరు 2,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రప్రజలకు చేస్తున్న మేలును వాలంటీర్లు ప్రతి కుటుంబానికి చాటిచెప్పాలని వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి, సచివాలయ మండల అధ్యక్షుడు హనుమంతు,వైసిపి మండల అధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామసచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయ మండల అధ్యక్షుడు హనుమంతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు పేదప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. జగనన్న ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూరుస్తూ ప్రతి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. జగనన్న మాట ఇచ్చాడంటే మాట మీద నిలబడే వ్యక్తి అని కొనియాడారు. వాలంటీర్లు సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండ లబ్దిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి నగదును బదిలీ చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రతి వాలంటీరు తమ పరిధిలోని ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాన్ని చాటి చెప్పి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించాలన్నారు. రాబోయే రోజుల్లో జగనన్నకు అండగా నిలవాలని ప్రజలకు సూచించాలని కోరారు.

వాలంటీర్లు తమ పనితీరు మార్చుకోండి :- వాలంటీర్లు తమ పనితీరును మార్చుకోవాలని ప్రతి వాలంటీర్ స్వచ్ఛంధంగా సేవాభావంతోనే పనిచేయాలని మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయ మండల అధ్యక్షుడు హనుమంతు,మైనార్టీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ టిఎండి హుస్సేన్‌లు అన్నారు. శనివారం ఎద్దులదొడ్డి సచివాలయంలో జరిగిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమానికి తక్కువ సంఖ్యలో వాలంటీర్లు హాజరు కావడంతో వాలంటీర్లు తమ నిర్లక్ష్యాన్ని వీడి తమ పనితీరును మార్చుకోవాలని సూచించారు. సిఎం జగన్ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యమే సచివాలయం,వాలంటీర్ల వ్యవస్థ అని అన్నారు. ముఖ్యమంత్రి ప్రజలకు అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని వాలంటీర్లు భాద్యతగా ప్రజలకు అందించాలన్నారు. వాలంటీర్లు,ప్రభుత్వ కార ్యక్రమాలకు హాజరు కాకపోతే ప్రజలకు ఏమని వివరిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వాలంటీర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండ జగనన్న ప్రజలకు చేసిన మేలును వివరించాలని వివరించాలన్నారు. లేనిపక్షంలో వాలంటీర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వాలంటీర్లకు కిట్లను అందచేసి వైకాపా జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి తిరుపాల్,మాజీ జడ్‌పిటిసి సభ్యుడు పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి,పత్తికొండ మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం రెడ్డి,రాతన మోహన్‌రెడ్డి,తుగ్గలి మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి విజయ్‌రెడ్డి,కోఆప్షన్ మెంబర్ చాంద్ భాషా,శభాష్‌పురం రాఘవరెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి,ఎద్దులదొడ్డి రామాంజనేయులు,కోతికొండ ఈశ్వర్‌రెడ్డి, సుధాకర్,వడ్డే వెంకట్‌రాముడుతో పాటు వైకాపా నాయకులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 10,120 హెక్టార్లలో పంటనష్టం

:-14,000 మంది రైతులతో జాబితా సిద్ధం



**పెద్దకడబూరు,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో తీవ్ర వరా ్షభావ పరిస్థితుల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నష్టపోయిన రైతుల జాబితాను సిద్ధంచేసి ఉన్నతాధికా రులకు పంపినట్లు ఏఓ వరప్రసాద్ శనివారం విలేకరులకు తెలిపారు.మండలంలో 10,120 హెక్టార్లలో పంటనష్టం జరిగిందని పత్తిపంట 5845 హెక్టార్లు,మిరప 3400,వేరుశనగ 431,ఆముదం 234,కంది 97,సజ్జ 41,కొర్ర 21,మొక్కజొన్న 11 హెక్టార్లలో పంటనష్టం జరిగిందన్నారు.మొత్తం 13,000 హెక్టార్లలో సాగైతే వరి,కూరగాయలు కాకుండా 10,120 హెక్టార్లలో పంటనష్టం జరిగిందన్నారు.ఇందుకు సంబంధించి 14000 మంది రైతులతో కూడిన తుదిజాబితాను ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు.

## మెడికల్ కళాశాలకు, వైద్యాలయంకు రాష్ట్రస్థాయి అవార్డులు



**కర్నూలు అర్బన్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ఉత్తమ సేవలు అందించిన విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రతి సంవత ్సరం డిసెంబరు 1న ప్రపంచ ఎయిడ్స్‌దినోత ్సవం సందర ్భంగా అందజేసిన రాష్ట్రస్థాయి అవార్డులు కర్నూలు వైద్య కళాశాల మరియు వైద్యాలయంకు రెండింటికి అవార్డులు వచ్చాయని ఆసుప త్రి సూపరింటెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి తెలిపారు. ఉత్తమ అవార్డుగా ఐసిటిసి ఓపీ 39(ఐసిటిసి), స్టేట్ రిఫరెన్స్ లేబరేటరీ (ఎస్ఎల్ఆర్) మైక్రో బయాలజీ విభాగాలలో రెండు రాష్ట్రస్థాయి అవార్డులు కరూ ్నలు మెడికల్ కళాశాల, వైద్యశాలకు అవార్డులు లభించడం శుభపరిణామం అన్నారు. ఐసిటిసి ఓపీ:39(ఐసిటిసి),స్టేట్ రిఫరెన్స్ లేబరేటరీ (ఎస్ఎల్ఆర్) మైక్రో బయాలజీ విభాగాల సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈరాష్ట్రస్థాయి అవార్డులను రెండు విభాగాల సిబ్బందికి అందించినట్లు తెలిపారు. కార్యక్రమానికి అసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, మైక్రోబయాలజి విభాగపు అధిపతి డా.రేణుకాదేవి, ఐసిటిసి మెడికల్ అఫీసర్ డా.శిరీష, డా.హరిత, అసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

**- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి,డిసెంబర్2,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్దే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు.అభివృద్ధి పనుల ప్రారంభానికై మండలంలోని చెర్లకొత్తూరు గ్రామానికి శనివారం చేరుకున్న ఎమ్మెల్యే శ్రీదేవికి గ్రామ నాయకులు శేఖర్‌చౌదరి, సీతా రామయ్య,సంజీవరెడ్డి పూలు,మేళతాళాలు,బాణసంచాతో ఘనస్వాగతం పలికారు.ఎమ్మెల్యే శ్రీదేవి గ్రామనాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలోని ఎస్సీ కాలనీతో పాటు ఇతర కాలనీల్లో రూ.17లక్షల జి.జి.ఎం.పి నిధులతో వేసిన సిసి రోడ్లను ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ప్రతిపక్షాల నాయకులు మోసపూరిత మాటలతో మీ దగ్గరకు వస్తారని వారి మాటలు నమ్మవద్దన్నారు.దేశంలోని ఏ ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధి,ప్రజలకు సంక్షేమ పథకాలు వారి ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్న ఘనత వైకాపా జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఆమె ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,వైకాపా నాయకులు,అధికారులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా రిజిస్ట్రేషన్స్ ప్రక్రియ వేగవంతం చెయ్యండి



**నందికొట్కూరు,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 15 నుండి జరగబోయే ఆడుదాం ఆంధ్రా-2023 క్రీడల యొక్క రిజిస్ట్రేషన్స్ వేగవంతంగా చేయాలని మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ ఆదేశించారు. శనివారం స్తానిక జైకిసాన్ పార్కులో పట్టణంలోని 14 సచివాలయాల వార్డు వాలెంటీర్లకు, వ్యాయామోపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆడుదాం ఆంధ్రా-2023షెడ్యూల్, నగదు బహుమతి, నియమ నిభంధనలు వివరించారు. అనంతరం కాంపిటీటివ్ గేమ్స్ అయిన క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో,షటిల్ బ్యాడ్మింటన్‌లు సచివాలయ స్థాయిలో ఏ విధంగా నిర్వహించాలి అని ప్రాథమిక శిక్షణా ద్వారా అవగాహన కల్పించారు. తప్పని సరిగా 15 ఏళ్ళు పైబడిన స్త్రీలు, పురుషులు క్రీడల్లో పాల్గొనేందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల, కర్నూలు శాప్ కో-ఆర్డీనేటర్లు పెరుమాళ్ళ శ్రీనాథ్, స్వామిదాసు రవికుమార్, నియోజకవర్గం ఇన్‌చార్జ్ శ్రీమతి డోరతి, మండల ఇన్‌చార్జ్ వీరన్న, ఫిజికల్ డైరెక్టర్లు ఆసిఫ్, రాగన్న, సుంకన్న, రజాక్, విజయకుమారి, జెసింత, రాజేశ్వరీ, సరస్వతి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలేటిస్వామి ఆలయానికి రూ.5.67లక్షల ఆదాయం



**బేతంచెర్ల,డిసెంబర్2,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.5,67,736ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి,శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకునేందుకు విరివిగా తరలిరావడం జరిగింది.ఇందులో భాగంగా వివిధ సేవా టిక్కెట్లు,లడ్డూ ప్రసాదాల విక్రయం,వసతి గృహాల అద్దెలు,విరాళాల ద్వారా ఈ ఆదాయం చేకూరినట్లు వారు తెలిపారు.ఇందులో తాడిపత్రి పట్టణం శ్రీ రాములపేటకు చెందిన బసినేని దేవాన్ష్ పేరు మీదుగా అతని తండ్రి మదనగోపాల్ స్వామివారి ఆలయ అభివృద్ధి కోసమై రూ.78,500లు విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు.దాతను స్వామివారి శేషవస్త్రాలను దాతకు అందజేసి తీర్థప్రసాదాలను అందజేసినట్లు వారు తెలిపారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవస్థాన ఆవరణంలో ఈనెల 21వ తేది నుండి 23వ తేది వరకు జంతు బలులకు అనుమతిలేదని అలాంటి కార్యక్రమాలు ఏదైనా నిర్వహించుకోవాలంటే భక్తులు వాయిదా వేసుకోవాలని వారు కోరారు.

# గుండెపోటుతో అటెండర్ సుకుర్ మృతి



**దేవనకొండ,డిసెంబరు 2,ప్రభాతవార్త :** స్థానిక తహాశీల్దార్ కార్యాల యంలో అటెండర్‌గా పనిచేస్తున్న అటెండర్ సుకుర్ (58) శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. రోజు మాదిరిగానే విధులకు హాజరై విధులు నిర్వర్తిస్తుండగా గుండెపోటు రావడంతో పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తహాశీల్దార్ వెంకటేష్ నాయక్,ఆర్ఐ వెంకటేశ్వర్లు,విఆర్‌ఓలు ఆనంద్‌కుమార్, జాకీర్,దాదావలిలు అటెండర్ సుకుర్ భౌతికకాయాన్ని సందర్శించి భాదిత కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కారాలకు రూ.25వేలు కుటుంబ సభ్యులకు అందచేశారు. ప్రభుత్వం నుండి బెనిఫిట్స్‌ని మృతుడి కుటుంబానికి అందేలా చూస్తామని తహాశీల్దార్ తెలిపారు. అలాగే రెవెన్యూ సిబ్బంది సుకుర్ మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

# సామాజిక తనిఖీ వేదిక..రికవరి లేదిక..

**- ఉపాధి హామీ పనుల్లో రికవరికి కేవలం రూ.59వేలు మాత్రమే..**
**- సామాజిక తనఖీ బహిరంగ సభలో పిడి వెల్లడి..**



**కోసిగి, డిసెంబరు 2, ప్రభాతవార్త :** సామాజిక తనఖీ వేదికగా జరిగిన బహిరంగ సభలో అధికారులు కేవలం రూ.59 వేల మాత్రమే రికవరి చూపడం జరిగింది.. శనివారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, మేజర్ సర్పంచ్ సంజిపోగు అయ్యమల ఆధ్వర్యంలో జిల్లా ఉపాధి హామీ పిడి సలీమ్‌బాష మండలంలో జరిగిన ఉపాధి హామి పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సభను నిర్వహించారు.. ఇందులో భాగంగా గత పది రోజులుగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జరిగి ఉపాధి హామీ పనులకు సంబందించిన తనిఖీలు నిర్వహించిన సీఆర్‌పిలు తీసుకొచ్చిన నివేధికలను బహిరంగ సభలో వివరించారు.. కాగా వీరు సేకరించి, తనిఖీ చేసిన పనులకు సంబందించి కేవలం రూ.59,850లు మాత్రమే పనులలో పక్కదోవ పట్టినట్లు అధికారులు దృవీకరించారు.. ఈ సందర్భంగా పిడి సలీం బాష వివరాలను తెలుపుతూ మండలంలోని 24 గ్రామాలలో 53 పిఆర్ పనులు జరుగగా, ఉపాధి హామీ పనులు 969 జరిగినట్లు తెలిపారు.. ఇందుకు గానూ పిఆర్ పనులు 53కు గానూ సుమారు రూ.2,28,29,447లు వ్యయం అయ్యాయన్నారు.. అలాగే 969 ఉపాధి పనులకు సంబందించి రూ.8,33,19,793లను వివిధ పనుల ద్వారా చెల్లించడం జరిగిందని తెలిపారు.. మొత్తం రూ.10,61,49,240లు వ్యయం అయినట్లు వీటికి సంబందించి పనులలో పురోగతి కనిపించిందని తెలిపారు.. అయితే అక్కడక్కడ జరిగిన పనులలో కాస్తా నిధులు పక్కదారి పట్టాయని, కేవలం రూ.59వేలు మాత్రమే జరిగిందన్నారు..ఇందులో పెనాల్టి ద్వారా 39వేలు, రికవరి ద్వారా 20,850లు మొత్తం రూ.59,852లను రికవరికి ఆదేశించినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వాటర్‌షెడ్ అడిషనల్ పిడి మాధవీలత, ఏపిడి లోకేశ్వర్, ఎస్‌ఆర్‌పి మల్లికార్జున, ఏపివో జయరామ్,

# పల్లెలో పట్టుతప్పుతున్న... పల్లెనిద్ర...?



**ఆత్మకూరు డిసెంబర్2,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ఆశయంతో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలకు అండగా నిలిచే విదంగా వైసిపి ప్రభుత్వం ఉందంటూ భరోసా కల్పించే విదంగా పరిపాలన ముందుకు సాగిస్తూ వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన నవరత్న సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేసే విదంగా నేతలు ముందుండాలని తెలిపిన విషయం అందరికి విదితమే ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి పార్టీ అద్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పల్లెనిద్ర కార్యక్రమంను ప్రారంభించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో బడుగు, బలహీన వర్గాలు ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ కాలనీలలో ఉండే ప్రజా సమస్యలను తెలుసుకోని ఆ సమస్యలను పరిష్కరించే విదంగా అధికార పార్టీ నేతలు పార్టీ ఆదిష్టానం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ పల్లెనిద్ర కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కాలనీలో అధికార పార్టీ నేతలు బస చేయాల్సి ఉంది. అయితే గ్రామీణ ప్రాంతాలలో గాందీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యల పేరుతో నిర్మించిన సచివాలయాలే నేతలకు విడిది గృహాలుగా మారాయని చెప్పవచ్చు. పల్లెలో పట్టుతప్పుతున్న పల్లెనిద్ర కార్యక్రమంపై ప్రత్యేక కథనం.. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో గ్రామీణ ప్రాంతాలలో వైసిపి ప్రభుత్వంలో జరుగుతున్న పల్లెనిద్ర కార్యక్రమంపై ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో రాత్రివేళ సమయంలో ప్రజలతో అరుగులు, దేవాలయం, చర్చిల ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించి ఎస్సీ,ఎస్టీ కాలనీలోనే పల్లెనిద్ర చేయాలని ఆదేశాలు రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపిన్నట్లు సమాచారం. ప్రభుత్వ ఆశయం నీరుకారిపోతుందని చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలకరించే నాదుడే కరవైయారని ప్రజలు విమర్శిస్తున్నారు. విందు బోజనాలు, సచివాలయాలలో నిద్రమత్తుకే పరిమతితమైన నేతలపై పలు ఆరోపణలు వెలువడుతున్నాయి. ఎస్సీ ఎస్టీ కాలనీలో పల్లెనిద్ర చేయలేక తీవ్రంగా దళిత సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలను అవమాన పరిచే విదంగా పల్లెనిద్ర కొనసాగిస్తున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి. రాజకీయంలో గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న విమర్శలపై నేతలు ఎలాంటి స్పందన లేదు. ఆత్మకూరు మండలంలో పల్లెనిద్ర పట్టుతప్పుందని గ్రామీణ ప్రాంత ప్రజలు చర్చించుకోవడం విశేషంగా మారిందని చెప్పవచ్చు.

# ఈనెల 20వ తేదీ వరకు కాలువకు సాగునీరు అందించాలి

**- ఎల్లెల్సీ కాలువ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ని కలిసి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు**



**కౌతాళంరూరల్, డిసెంబర్02, ప్రభాతవార్త;** ఈనెల 20వ తేదీ వరకు ఎల్లెల్సీ కాలువకు సాగునీరు అందించాలని ఎల్లెల్సీ నీటివాటా సభ్యులు సాయిబాబా, రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎల్లెల్సీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లెల్సీ నీటివాటా సభ్యులు సాయిబాబా మాట్లాడుతూ తుంగభద్ర డ్యామ్ బోర్డు పరిధిలోని ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో 1,53,000 ఎకరాల సాగుభూమి ఉందని, వీటికి తుంగబద్ర కాలువ నీరే ప్రధాన వనరు అని చెప్పారు. తుంగబద్ర కాలువ కింద సాగుభూమిలో మిరప, పత్తి పంటలు ఎకుకవగా పండిస్తున్నారన్నారు. ఈ యేడాది బోర్డు మీటింగ్‌లో కాలువలకు నవంబర్ 30వ తేదీ వరకు నీరు ఇవ్వాలని నిర్ణయించారని, అలాగాకుండా ఈనెల 20వ తేదీ వరకు నీరు అందించేలా చూడాలని వారు కోరారు. ప్రస్తుతం డ్యాం ప్రాంతంలో వర్షాలు కురవడంతో 4 టీఎంసీల నీరు రిజర్వాయర్‌లోకి వచ్చి చేరిందని, దీంతో రైతులకు ఇంకొన్ని రోజులు నీరు ఇవ్వడానికి అవకాశం ఉందన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే కాలువపై సీఆర్‌పీఎఫ్ బలగాలను రప్పించి నీటికి కాపలాగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లెల్సీ కాలువ రైతులు దస్తగిరి, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె,డిసెంబర్2,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కరీంబాగ్ కాలనీలో నివాసముంటున్న కైప మహేశ్వరరెడ్డి నంద్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి రావడంతో విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మహేశ్వరరెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మహేశ్వరరెడ్డికి ఎప్పుడు తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.అలాగే మహేశ్వరరెడ్డి ఆరోగ్యం పై శ్రద్ద తీసుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయనకు సూచించారు.వైసీపీ కోసం పనిచేసే ప్రతి నాయకుడు,కార్యకర్తకు తన సహాయ సహకారాలు అండదండలు ఉంటాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే వెంట బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి,రమణ గౌడ్,పోలూరు కృష్ణ,కాపులపల్లె కొండారెడ్డి తదితరులు ఉన్నారు.

# క్షేత్రంలో అబివృద్ధి కార్యక్రమాలు ఈఓ పరిశీలన



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్02, ప్రభాతవార్త :** పరిపాలనాంశాలలో భాగంగా శ్రీశైలందేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు ఇంజనీరింగ్ సిబ్బందితో కలసి భక్తుల సౌకర్యాలపై క్షేత్రంలో పలు అబివృద్ధి పనులను పరవిశీలించారు.ఈ సందర్బంగా ఈఓ మాట్లడుతూ ట్రాఫిక్ సమస్యలు తలేత్తకుండా ఉండేందుకు రోడ్ల భవనాలశాఖ అతిధిగృహం కూడలి వద్ద విలైనంత మేరకు రహదానికి ఇరువైపుల విస్తరింపజేసేందుకు చర్యలు చేప్పట్టాలనా న్నరు.క్షేత్ర పరిదిలో రహదారికి ఇరువైపు ఎప్పటికప్పుడు జగింల్ క్లియరన్స్ పనులు చేప్పటాలని చెప్పారు.అన్ని కూడళ్ల వద్ద తగినంత మేరకు వీధిదీపాలను ఏర్పాటు చేయాలన్నారు.క్షేత్రపరిదిలో మరికోన్ని చోట్ల వాహనాల పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ రామకృష్ణ,మురళీధర్‌రెడ్డి,ఇన్‌చార్జ్ డిఈ సుబ్బారెడ్డి,పర్యవేక్షకులు అయ్యన్న,ఉధ్యానవన ఆధికారి లోకేష్, ఏఈలు పాల్గోన్నారు.

# ప్రజల సంక్షేమమే జగనన్న ధ్యేయం

**- కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ**



**అవుకు,డిసెంబర్2,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని 3 గ్రామ సచివాలయం పరిధిలో శనివారం బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ సందర్భంగా ఎమ్మెలే ్య కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందని అందులో భాగంగానే పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.15లక్షలు,గడప గడపకు మనప్రభుత్వం నిధులు రూ.60లక్షలు,డీఎంఎఫ్ నిధులతో కూడ అవుకు పట్టణ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడం జరిగిందని ఆయన తెలియజేశారు.అనంతరం పట్టణంలో రూ.1.20కోట్లతో నూతనంగా నిర్మించబోయే కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి,కాటసాని ఓబుళరెడ్డిలు సంయుక్తంగా భూమిపూజ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధి వైసీపీకి రెండు కళ్లు లాంటివని ప్రజల సంక్షేమమే ముఖ ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఆయన తెలియజేశారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలన్నదే ప్రజల ఆకాంక్ష అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి,వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి,చల్లా భాస్కర్‌రెడ్డి,అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి,అవుకు మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,చల్లా చైతన్యరెడ్డి, చల్లా చరణ్‌రెడ్డి, బలిజ సంఘం అధ్యక్షులు కునుకుంట్ల రామన్న,అవుకు మండలం గ్రామ సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం,కొవ్వూరు మద్దయ్య,వాయునందగౌడ్,బలిజ సంఘం ఉపాధ్య క్షులు నీరుకట్టు కిట్టన్న,బలిజ సంఘం మండల అధ్యక్షులు కంపిలి నారాయణ,బలిజ సంఘం సభ్యులు,మండల అధికారులు,గ్రామ సచివాలయ సిబ్బంది,వలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కొలిమిగుండ్ల,డిసెంబర్2,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామ సమీపంలో సోలార్ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ప్రధాన రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వల్లపు చిన ్నపెద్దరాజు కుమారుడు వల్లపు హరికృష్ణ(16)అనే యువకుడు మృతి చెందినట్లు కోవెలకుంట్ల సీఐ రామాంజులు తెలిపారు.హరికృష్ణ మరో యువకుడు బత్తుల ప్రసాద్‌తో కలిసి నాపరాళ్ల లోడ్‌కు వెళ్లి ట్రాక్టర్‌లో తిరిగి వస్తుండగా ట్రాక్టర్ ఇంజిన్‌లో కూర్చున్న హరికృష్ణ ట్రాక్టర్ కుదుపుల కారణంగా ట్రాక్టర్ పెద్ద టైర్ కిందపడి తీవ్ర గాయాలతో మృతి చెందాడని వివరించారు.కేసు నమోదుచేసుకుని హరికృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్ట ం నిమిత్తం బనగానపల్లెకు తరలించినట్లు తెలిపారు.

# ఓటరు నమోదు క్యాంపుకు విశేష స్పందన



**పెద్దకడబూరు,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటరు నమోదు రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేసింది. పెద్దకడబూరు మండలంలో తహశిల్దార్ వీరేంద్రగౌడ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఆయా పోలింగ్ కేంద్రాల్లో బిఎల్‌ఓల ద్వారా ఓటరు నమోదు ప్రక్రియ,వెరిఫికేషన్ చేపట్టారు.ఈ నమోదు కార్యక్రమంలో ప్రధాన పార్టీలైన వైసిపి,టిడిపి బూత్ ఇంఛార్జులు దగ్గరుండి ఓటరు లిస్టును పరిశీలిస్తున్నారు.శనివారం జరిగిన స్పెషల్ క్యాంపులను నౌలేకల్ గ్రామంలో తహశిల్దార్,ఎన్నికల ఆర్ఐ మహేష్ పరిశీలించారు.అలాగే బసలదొడ్డి గ్రామంలో ఆర్ఐ మహేష్ పరిశీలించారు.ఈ సందర్భంవగా తహశిల్దార్ మాట్లాడుతూ 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలన్నదే ఎన్నికల కమీషన్ లక్ష్యమని అందులో భాగంగానే ఈ ప్రక్రియ చేపట్టామన్నారు.ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే నేడుకూడా క్యాంపు కొనసాగుతుందన్నారు.అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

# గుండాలనట్టులో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన ఎంఎల్‌ఏ తొగూరు ఆర్థర్

**పాములపాడురూరల్, డిసెంబరు 2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండాలనట్టు గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఎంఎల్‌ఏ తొగూరు ఆర్థర్ చొరువ చూపారు.త్రాగునీటి సమస్యను రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ ఓర్సు రామసుబ్బయ్య,వేంపెంట సర్పంచ్ మాణిక్యమ్మ,వైకాపా నాయకులు నెమలి రమణారెడ్డి,దానమయ్య,గంటా రమేష్,దరగయ్య,నాగరాజు బానకచర్ల గ్రామంలో జరిగిన పల్లెకు పోదాం కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకవచ్చారు.ఎంఎల్‌ఏ తక్షణమే స్పందించి మండల పరిషత్తు నిధులు రూ.లక్ష ఖచ్చు చేసి గుండాలనట్టు గ్రామంలో నూతన మోటార్లను ఏర్పాటు చేసి ఎంపిడివో గోపికృష్ణకు ఆదేశించగా అధికారులు శనివారం గ్రామానికి విచ్చేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించారు.

# రాముడి గుడి నిర్మాణ పనులు ప్రారంభం - చల్లా శ్రీలక్ష్మి



**అవుకు,డిసెంబర్2,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని ఈబీసీ కాలనీలో వెలసిన శ్రీ కోదాండ సీతారాములవారి గుడి నిర్మాణ పనులను స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి సతీమణి,అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి గడప మొదటి శిలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా చరణ్‌రెడ్డి, చల్లా చైతన్యరెడ్డి,ఆలయ పెద్దలు బోయ రాజు,భక్తులు పాల్గొన్నారు.

# 2024ఎన్నికల్లో తెదేపా గెలుపును ఎవ్వరూ అడ్డుకోలేరు..!

**:- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ**



**ఆదోని రూరల్,డిసెంబరు 2,ప్రభాతవార్త :** 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవ్వరూ అడ్డుకోలేరని టిడిపి మాజీ ఇంచార్ జ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని ఎంఐజి కాలనీలో కాపు సంఘం నాయకుడు,వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ ఎన్ రంగన్నను స్వగృహానికి గుడిసె కృష్ణమ్మ వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలనే ధ్యేయంగా ప్రతిఒక్క నాయకుడు,కార్యకర్త పనిచేయాలన్నారు. అలాగే ఆదోని నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగురవేయాలని తెదేపాలో చురుకైన కార్యకర్తగా మీరు పని చేయాలని రంగన్నను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ, వడ్డేమాన్ గోపాల్,పట్టణ ముస్లిం మైనార్టీ నాయకుడు సాదిక్ వలి,బాబురావు,వీరేష్,స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# తవ్వేకొద్ది బయటపడుతున్న దొంగ ఓట్లు

**-ప్రజలు అప్రమత్తంగా ఉండండి - ఎమ్మెల్సీ బిటి నాయుడు**



**కర్నూలు నూ ్యసిటి, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైయస్ జగన్ మోహన్‌రెడ్డి తన ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉన్నట్లు గమనించి తిరిగి రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురుద్దేశ్యంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో వేలాదిగా దొంగ ఓట్లను తన ప్రజాప్రతినిధులతో వైసీపీ క్యాడర్ వాలంటీర్లతో నమోదు చేయించారని టిడిపి మద్దతుదారుల ఓట్లు జాబాతాలో లేకుండా జాగ్రత్తలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు అరోపించారు. శనివారం మీడియాతో మాట్ల ్లడుతూ ఇప్పటికే ఓట్ల జాబితాలోని అక్రమాలపై టిడపి ఇంచార్జీలతో కలిసి ఎన్నికల ఎన్నికల అధికారి జిల్లా కలెక్టరుకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ కూడ ఓటర్ల జాబితాలోని ఉన్న అవకతవకలపై ఎన్నికల కమిషన్ వారికి విన్నవించుకునేందుక రేపటి వరకు అనగా డిసెంబరు 3వరకు అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కొత్తగా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేవారు, చిరునామ మార్పుచేయిం చుకోవడం, మృతిచెందిన వారి పేర్లు తొలగించేందుకు అవకాశముం దని ప్రతి ఓటరు మహాశయుడు కూడ ఓటు ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంతో ఓటు ఒక ఆయుధమని ఈ ఆయుధాన్ని కొంతమంది స్వార్థ రాజకీయ పరులు తమస్వార్థం కోసం దుర్వినియోగం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు కూడ మీయొక్కపేరును ఓటర్ల జాబితాలో నమోదు చేయించుకొని ఓటు అనే ఆయుధంతో తగిన బుద్దిచెప్పాలని ఈ సందర ్భంగా విజ్ఞప్తిచేస్తున్నట్లు తెలిపారు.

# ప్రతిఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**- కోడుమూరు బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్**



**కర్నూలు రూరల్,డిసెంబరు 2,ప్రభాతవార్త :** 18సం॥ల వయసు దాటిన ప్రతిఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోడుమూరు బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో శనివారం పోలింగ్ బూతుల్లో 18సం॥లు నిండిన వారందరికి కొత్త ఓటరు నమోదు చేసుకోవడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా మండలంలోని గార్గేయపురం,నందనపల్లి,పడిదెంపాడు,పసుపల, పి రుద్రవరం,పూడూరు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి అక్కడున్న బూత్ లెవెల్ ఆఫీసులను కలిసి కోడుమూరు బిజెపి అసెంబ్లీ కన్వినర్ మీసాల ప్రేమ్‌కుమార్,బిజెపి నాయకులు సద్దల మధుకిషోర్,సుధాకర్‌రెడ్డి,బాల్ చందు,శివనాయుడులు పోలింగ్ బూత్‌లలో కొత్త ఓటర్లుగా నమోదు చేసుకున్న సరళిని పరిశీలించారు. ఈ సందర్బంగా మీసాల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన యువతీ,యువకులు తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకుని ఓటు హక్కును పొందాలని అన్నారు. ఓటు హక్కు కలిగి ఉండడం మనకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ సాధించలేని అమసర్ధ ఎమ్మెల్యే కాటసాని

**- కరువు రైతులను వెంటనే ఆదుకోవాలి - మాజీ ఎమ్మెల్యే బీసీ**



**కొలిమిగుండ్ల,డిసెంబర్2,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయునిపేట చెరువుకు లిఫ్ట్‌ఇరిగేషన్ సాధించలేని అసమర్థుడు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు.శనివారం కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయునిపేట,పెద్దవెంతుర్ల గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే బీసీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన గ్యారెంటీలను మహిళలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికి రైతులను ఆదుకోవడం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు.గతంలో తాను ఎమ్మెల్యేగా ఉండగా తిమ్మనాయునిపేట చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సంబంధించి జీవో విడుదల చేసినప్పటికి వైసీపీ ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ సాధించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి,టీడీపీ నియోజకవర్గ సమన్వయ కర్త వీఆర్ లక్ష్మిరెడ్డి,స్థానిక టీడీపీ నాయకులు చెన్నారెడ్డి,ద్వారకారెడ్డి,గోవర్ధన్,రంగన్న,లేపాక్షిరెడ్డి,తిమ్మనాయునిపేటకు చెందిన గోపాల్,గిరి,సుబ్బరాయుడు,బాలసుబ్బరాయుడు పాల్గొన్నారు.